సాక్షి 24|7
పశ్చిమగోదావరి
సోమవారం 21-8-2017

'దండి' విగ్రహాలు తరలిస్తే ఉద్యమిస్తాం ..3లో

48 కిలోల గంజాయి స్వాధీనం ..7లో



దక్కని ఆసరా

- » కౌలు రైతులకు ఏటా రిక్త హస్తమే
- » గుర్తింపు కార్డులిచ్చినా నిష్ప్రయోజనమే
- » ప్రయివేటు వడ్డీ వ్యాపారులే దిక్కు
- » రుణాలన్నీ భూ యజమానులకే

ఏలూరు (మెట్రో) :

సొంతభూములు లేకున్నా కౌలుకు భూములు తీసుకుని వాటిని సాగు చేసేందుకు అష్టకష్టాలు పడుతున్న కౌలు రైతులకు గుర్తింపు కరువయ్యింది. భూమిపై హక్కు లేదంటూ వారికి బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో వడ్డీ వ్యాపారులనే ఆశ్రయించడం కౌలు రైతులకు పరిపాటిగా మారిపోయింది.

వాస్తవానికి కౌలు రైతుల బాధలు తొలగించేందుకు వారు సంతోషంగా సాగు చేసుకునేందుకు, ప్రభుత్వ పరంగా నిర్దేశించిన రాయితీలు అందించేందుకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చినా ఆ కార్డులు పొందిన రైతులకు జిల్లా

మిగతా 2వ పేజీలో ▶



ఈ ఫొటోలోని వ్యక్తి పేరు లంక శ్రీనివాస రావు, ఉంగుటూరు మండలం కైకరంలో 4 ఎకరాలు భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. కౌలు రైతు కార్డును పొందిన శ్రీనివాసరావు మరో నలుగురు రైతులతో కలిసి జాయింట్ లయబులిటీ బ్యాంకు ఖాతాను కైకరం బ్యాంకులోనే ప్రారంభించారు. అయితే వీరు కౌలుకు తీసుకున్న భూయజమానికి రుణం మంజూరు చేశామని కైకరం ఎస్‌బిఐ అధికారులు వీరి ఖాతానే రద్దు చేశారు.



ఈ ఫొటోలోని వ్యక్తుల పేర్లు గున్నువీరాంజనేయులు, పూజారి వెంకటేశ్వరరావు. వీరు ఉంగుటూరు మండలం కైకరంలో కౌలుకు భూములు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. వీరికి కౌలు రైతుల గుర్తింపు కార్డు ఉంది. అయినప్పటికీ మండలంలో వీరికి ఏ బ్యాంకు కూడా రుణం ఇచ్చేందుకు ముందుకు రాలేదు. వీరిలో ఒక రైతు 4 ఎకరాలలో వ్యవసాయం చేస్తుంటే మరో రైతు 5 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారు.



కోడేరులోని వశిష్ట గోదావరిలో కాపుల జలదీక్ష, పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి తదితరులు

కాపు నేతల జలదీక్ష

- ఉద్యమాలతో కాపు రిజర్వేషన్లు సాధిస్తాం
- జిల్లా సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు
- వశిష్ట గోదావరిలో నాయకుల జలదీక్ష

..2లో



ఇండస్ట్రీలో దగ్ధమవుతున్న హెయిర్

రూ.6 కోట్ల విలువైన జుత్తు దగ్ధం

- కొవ్వూరు హెయిర్ ఇండస్ట్రీలో అగ్నిప్రమాదం
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌గా నిర్ధారణ
- మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది

..2లో

కాపు నేతల జలదీక్ష


కాపులను ఉద్దేశించి మాట్లాడుతున్న చినిమిల్లి వెంకట్రాయుడు

ఆచంట :

కాపు ఉద్యమం తుది దశకు చేరుకుందని, అందరూ ఐక్యతతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం కోడేరులో మండల కాపు సంఘం నాయకుడు తోలేటి రాంబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చినిమిల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ కాపుల్లో పేదరికం అధికంగా ఉందని, అనేక మంది కాపులు కూరగాయలు, తోపుడు బళ్లు, తాపీ కార్మికులు, వ్యవసాయ కూలీలుగా ఉన్నారని అన్నారు. ఆనాడు రిజర్వేషన్ల ఆవశ్యకత గురించి పెద్దలు దూర దృష్టితో ఆలోచన చేయలేకపోయారని ఫలితంగా నేడు కాపులు విద్య, ఉద్యోగాలకు దూరమై దుర్భరమైన జీవితం అనుభవించాల్సి వస్తోందని అన్నారు. భవిష్యత్‌లో కాపులు అధికారం చేపడితే తమకు మనుగడ ఉండబోదన్న దుర్బుద్ధితో గత ప్రభుత్వాలు కాపులను బీసీ జాబితా నుంచి తొలగించాయని ఆరోపించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు కాపులవైపు చూడవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు కాపులు కోల్పోయిన రిజర్వేషన్లు తిరిగి ఇస్తానని, కాపులను ఆరు నెలల్లో బీసీ జాబితాలో చేరుస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన విషయం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ ముద్రగడ పాదయాత్ర చేపడితే చంద్రబాబు దానిని అణచివేసే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభంపై సాటి కాపు మంత్రులు, నాయకులతో ఎదురుదాడి చేయిస్తూ కించపరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాపులను సంఘ విద్రోహ శక్తులుగా చూపిస్తూ ఇతర కులాలను కాపుల నుంచి దూరం చేసే కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పాలకొల్లు నియోజకవర్గ కాపు సంఘం నాయకుడు ముచ్చెర్ల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా ఎంత మందిపై కేసులు బనాయించినా ఇచ్చిన హామీ అమలు చేసే వరకూ విశ్రమించేది లేదని అన్నారు. ముద్రగడ పిలుపు మేరకు ఎటువంటి త్యాగాలకైనా కాపులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కాపు సంఘం పాలకొల్లు నియోజకవర్గ నాయకులు వంగా నరసింహారావు, పాలకొల్లు పట్టణ కార్యదర్శి జక్కంపూడి కుమార్, యలమంచిలి మండల కార్యదర్శి గాది ఆంజనేయులు, మండల కాపు సంఘం అధ్యక్షుడు తోలేటి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గణేశుల నాగేశ్వరరావు, కాపు సంఘం నాయకులు బోణం మునసబు, మండల కాపు సంఘం ఉపాధ్యక్షుడు గణేశుల సత్తిబాబు, ఆచంట పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వశిష్ట గోదావరిలో..

కోడేరులోని వశిష్ట గోదావరిలో కాపులు జలదీక్ష చేశారు. కాపులను బీసీ జాబితాలో చేర్చాలని, ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జలదీక్షకు పూనుకున్నారు. సుమారు గంట సేపు జరిగిన జలదీక్షలో జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడుతో సహా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాపులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే కాపును బీసీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.

స్వల్పంగా పెరిగిన గోదావరి వరద

కొవ్వూరు : గోదావరిలో వరద స్వల్పంగా పెరిగింది. ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం పెరుగుతోంది. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు 9.50 అడుగులు నమోదైంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు 8,400 క్యూసెక్కుల నీరు విడిచి పెడుతున్నారు. తూర్పు డెల్టాకు 4,500, సెంట్రల్ డెల్టాకు 1,900, పశ్చిమ డెల్టాకు 2వేల క్యూసెక్కులు చొప్పున సాగునీరు విడిచి పెడుతున్నారు. మిగిలిన 1,82,034 క్యూసెక్కుల జలాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు.

పశ్చిమ డెల్టాకు రెండువేల క్యూసెక్కులు

జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో గడిచిన మూడు రోజుల నుంచి పశ్చిమ డెల్టాకు 2వేలు క్యూసెక్కుల చొప్పున సాగు నీరు విడుదల చేస్తున్నారు. దీనిలో జీ అండ్ వీ కెనాల్‌కి 174 క్యూసెక్కులు, నరసాపురం కాలువకి 731, ఉండి కెనాల్‌కి 108, ఏలూరు కాలువకి 371, అత్తిలి కెనాల్‌కి 166 క్యూసెక్కుల చొప్పున సాగు నీరు విడుదల చేస్తున్నారు.

మాయ మాటలతో సొమ్ము కాజేసిన కేటుగాడు

కొవ్వూరు : పట్టణంలో మెరకవీధికి చెందిన చామర్తి సుబ్బారావుకి మాయ మాటలు చెప్పి అతని అకౌంట్ నుంచి గుర్తుతెలియని దుండగుడు రూ.50 వేలు కాజేశాడు. తాను బ్యాంకు మేనేజర్‌నని చెప్పి ఓ గుర్తుతెలియని వ్యక్తి తన ఇంటికి వచ్చాడని, ఏటీఎం రెన్యూవల్ చేయాలని చెప్పి కార్డు నెంబర్ చెప్పాలని కోరాడన్నారు. అతను వెళ్లిన ఐదు నిమిషాల వ్యవధిలో బాధితుని అకౌంట్‌లో ఉన్న రూ.50 వేలు ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. దీంతో బాధితుడు సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ ప్రసాదరావు తెలిపారు.

దక్కని ఆసరా

▶ మొదటి పేజీ తరువాయి

అధికారులు చేసే పనుల వల్ల ఎటువంటి ఉపయోగం లేకుండా పోతోంది. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించాలని జిల్లా అధికారులు నిర్ణయించుకుని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి కార్డులు పంపిణీ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం జిల్లా వ్యాప్తంగా 2లక్షల 97వేల మంది కౌలు రైతులు ఉన్నట్లు... వారికి కౌలు గుర్తింపు కార్డులు అందించినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. కార్డు ఉన్న రైతులను బ్యాంకు వద్దకు తీసుకెళ్లి రుణాలు ఇప్పించే బాధ్యతను రెవెన్యూశాఖకే అప్పగించారు. కానీ ఇవేమీ పట్టని రెవెన్యూ సిబ్బంది కేవలం కార్డులు మాత్రం ఇప్పించి చేతులు దులుపుకున్నారు.

జిల్లా లెక్కలు ఇవీ

జిల్లాలో మొత్తం 2లక్షల 97వేల మంది కౌలు రైతులు ఉన్నారని అధికారులు చెబుతున్నారు. వీరిలో 97వేల మందికి 120 కోట్ల రూపాయలు రుణాలుగా అందించినట్లు అధికారులు చెబుతున్నారు. 2011 సంవత్సరంలో కౌలురైతుల చట్టం అమల్లోకి వచ్చినప్పుడు 60 కోట్లు రుణాలుగా ఇచ్చామని బ్యాంకర్లు చెప్పారు. అదే విధంగా అనంతరం 2012లో 80 కోట్లు, 2013లో 140 కోట్లు, 2014లో 180 కోట్లు, 2015లో 200 కోట్లు, 2016లో 200 కోట్లు, 2017లో ఇప్పటి వరకూ 120 కోట్ల రూపాయలు రుణాలుగా ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. అయితే కౌలు రైతుల చట్టం వచ్చి 7 సంవత్సరాలు కావస్తున్నా.. రూ.500 కోట్లకు మించి రుణాలు అందించిన పాపాన పోలేదని అధికారులే ఒప్పుకుంటున్నారు. కానీ రుణ ప్రణాళిక మాత్రం ప్రతి ఏడాది వేల కోట్లు పెంచుకుంటూ పోతున్నారు. ఈ సంవత్సరం 6వేల 526 కోట్ల రూపాయల వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ ప్రణాళికలో 10శాతం కౌలు రైతులకు రుణాలుగా ఇస్తామని బ్యాంకర్లు, అధికారులు చెప్పారు. వీరు చెప్పినట్లు 652 కోట్ల రూపాయలు కౌలు రైతులకు రుణాలుగా ఇవ్వాలి.

వాస్తవ పరిస్థితి

జిల్లాలో ఉన్న ఏ ఒక్క కౌలు రైతుకూ రుణం అందిన పాపాన పోలేదు. జిల్లా అధికారులు చెప్పినట్లుగా 120 కోట్ల రూపాయలు కేవలం జిల్లాలోని కౌలు రైతులకు ప్రతి సంవత్సరం చేస్తున్న రుణాల రీషెడ్యూల్‌లో భాగమే. పైగా కౌలు రైతులకు కాకుండా.. భూ యజమానులకు రుణాలు ఇచ్చి, కౌలు రైతుల ఖాతాలనే బ్యాంకులు రద్దు చేస్తున్నాయి. ఇదేమని ప్రశ్నిస్తే కౌలు రైతులకు రుణాలు ఇచ్చేది లేదంటూ బ్యాంకులు ఖరాఖండిగా చెబుతున్నాయి. ఈ విధంగా కౌలు రైతులు బ్యాంకర్ల చుట్టూ తిరగలేక ప్రయివేటు వడ్డీ వ్యాపారులనే ఆశ్రయిస్తున్నారు. వడ్డీ వ్యాపారులు అందిన కాడికి కౌలు రైతులను దోచుకుంటున్నారు.

కౌలు రైతులు అంటే ఎందుకు కక్ష



కౌలు రైతులను ప్రభుత్వాలు, బ్యాంకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కనీసం రుణాలు ఇవ్వకపోగా బ్యాంకు ఖాతాలను రద్దు చేస్తున్నాయి. అధికారులు మాత్రం ప్రతి ఒక్కరికీ రుణాలు అందిస్తామని చెబుతున్నారు. రుణాలు ఇవ్వకున్నా, ఖాతాలు రద్దు చేసినా ఆ బ్యాంకుల వద్ద ఆందోళనలు చేస్తాం. బ్యాంకులకు తాళాలు వేసేందుకూ వెనుకాడం.

– కె.శ్రీనివాస్, కౌలు రైతుల సంఘం నాయకులు

రూ.6 కోట్ల విలువైన జుత్తు దగ్ధం

కొవ్వూరు : పట్టణంలో గాయత్రీ ఎంటర్‌ప్రైజెస్ హెయిర్ ఇండస్ట్రీలో ఆదివారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ప్రోసెస్ చేసిన హెయిర్, కొంత మేరకు ముడి సరుకు కాలిపోయింది. దీని విలువ సుమారు రూ.6 కోట్లు ఉంటుందని జిల్లా సహాయ అగ్ని మాపక అధికారి వై.సత్యనారాయణ తెలిపారు. ఇండస్ట్రీ నుంచి పొగలు రావడంతో స్థానికులు గుర్తించి యాజమాని మారిశెట్టి వెంకటేశ్వరరావుకి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అప్పటికే దట్టమైన పొగ కమ్ము కోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. గోదాముకి ఉన్న షట్టర్ తెరిచే అవకాశం లేకపోవడంతో కిటికీ అద్దాలు పగుల కొట్టి మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. ప్రమాదం సంభవించిన సమయంలో సుమారు రూ.9.50 కోట్ల విలువైన హెయిర్ గోదాములో ఉన్నట్లు యాజమాని వెంకటేశ్వరరావు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.6 కోట్ల విలువైన నాలుగు టన్నుల హెయిర్ కాలిపోయినట్లు చెబుతున్నారు. సకాలంలో మంటలు అదుపులోకి రావడంతో పెను ప్రమాదం తప్పింది. హెయిర్ కాలిపోవడంతో పరిసరాలకు దుర్వాసన వ్యాపించింది. జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి సత్యనారాయణ సంఘటనా స్థలానికి వచ్చిన ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించారు. అగ్నిమాపక అధికారి కె.సత్యానందం, ఇతర సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఇండస్ట్రీ యాజమాని మారిశెట్టి వెంకటేశ్వరావు ఈ ప్రమాద ఘటనపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు సీఐ పి.ప్రసాదరావు తెలిపారు.


అగ్నిప్రమాదాన్ని పరిశీలిస్తున్న సహాయ అగ్నిమాపక అధికారి వై.సత్యనారాయణ

జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా బుద్ధవరపు

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్):జిల్లా బ్రాహ్మణ సంఘానికి అధ్యక్షునిగా బుద్ధవరపు సత్య వెంకట సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాయత్రి బ్రాహ్మణ కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో సంఘ సభ్యులు ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా చల్లా సాయి, కోశాధికారిగా కూచిభట్ల ప్రసాద్, గౌరవాధ్యక్షులుగా కె.ఎల్.ఎన్.ధనకుమార్, స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా పుల్లాభొట్ల వెంకట సూర్యనారాయణ మూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షునిగా గన్నవరపు శ్రీనివాస్‌లు ఎన్నికై నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నరసాపురానికి చెందిన రెడ్డప్పధవేజీ పర్యవేక్షించారని, యూత్ గౌరవాధ్యక్షునిగా సబ్నీవీసు కృష్ణమోహన్, అధ్యక్షునిగా బొందలపాటి సుబ్రహ్మణ్య శర్మ, సెక్రటరీగా చెరుకుపల్లి సంతోష్‌లు ఎన్నిక జరిగినట్లు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని యామిజాల నరసింహమూర్తి, సోమంచి శ్రీనివాస శాస్త్రి, ఏవీఆర్ సుబ్రహ్మణ్యం, బొమ్మకంటి రాంబాబు, ప్రవా శ్రీనివాస్, భారతం శ్రీమన్నారాయణ, కె.శ్రీనివాస్ తదితరులు అభినందించారని వివరించారు.

మారు.. నిబంధనలు బేఖాతరు

- సెకండ్ హేండ్ వాహనాల క్రయవిక్రయాల్లో చిక్కులు
- ఫైనాన్స్ వ్యాపారుల ఇష్టారాజ్యం!
- అవగాహనలేమితో వాహనదారులకు ఇబ్బందులు

'పెరవలి మండలానికి చెందిన రమేష్ తణుకులోని ఒక ఫైనాన్స్ కంపెనీ ద్వారా సెకండ్ హేండ్ మోటారు సైకిల్ కొనుగోలు చేశాడు. కొన్నాళ్లు బాగానే ఉన్నా ఇటీవల ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడగా వాహనం వివరాలను పరిశీలించి దొంగిలించిన వాహనంగా నిర్ధారించారు. దీంతో కంగుతిన్న రమేష్ సంబంధిత ఫైనాన్స్ వ్యాపారిని సంప్రదించగా సరైన సమాధానం రాలేదు.'

'తణుకు పట్టణానికి చెందిన వెంకటేశ్వరరావు తన పాత వాహనాన్ని ఫైనాన్స్ వ్యాపారి ద్వారా విక్రయించాడు. రెండేళ్లు గడిచాక తాను విక్రయించిన వాహనానికి సంబంధించి జరిమానా విధించిన చలానా తనకు రావడంతో అవాక్కయ్యాడు. విషయం తెలుసుకునేందుకు రవాణాశాఖ కార్యాలయానికి పరుగు తీశాడు. తాను విక్రయించిన వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి యాజమాన్య హక్కు బదలాయించుకోలేదని తెలియడంతో తలపట్టుకున్నాడు.'

తణుకు :

ఇది ఒక్క రమేష్, వెంకటేశ్వరరావు పరిస్థితి మాత్రమే కాదు. ఇటీవల జిల్లాలో జరుగుతున్న ద్విచక్రవాహనాల క్రయవిక్రయాల్లో ఫైనాన్స్ వ్యాపారుల చేతుల్లో ఎంతోమంది మోసపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫైనాన్స్ వ్యాపారులు ప్రత్యేక షోరూంలు తెరుస్తున్నారు. తక్కువ ధరకు వాహనం కొనుగోలు చేస్తున్న వినియోగదారులు చిక్కుల్లో పడుతున్నారు. జిల్లాలో సెకండ్ హేండ్ వాహనాల వ్యాపారం నిబంధనలకు విరుద్ధంగా సాగుతోంది. రూ.కోట్లు మేర సాగుతున్న ఈ వ్యాపారంపై అటు పోలీసులు, ఇటు రవాణాశాఖ అధికారులు నిఘా లేకపోవడంతో ఇష్టానుసారం నడుస్తోంది. ప్రధానంగా పాత వాహనాలను అమ్మేసి తమపని అయిపోయిందని పలువురు చేతులు దులుపుకొంటున్నారు. అవగాహన లేకుండా వాహనాలు కొనుక్కుంటున్న వారు ఇబ్బందుల్లో పడుతున్నారు. జిల్లాలో వాహనాల మారు వ్యాపారం ఇటీవల బాగా విస్తరించింది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఒకరి నుంచి మరొకరికి చేతులు మారుతున్నాయి. కార్లు, ఆటోలు, బైక్‌లు ఇలా సెకండ్ హేండ్ వాహనాలు క్రయవిక్రయాలు సాగుతున్నాయి. ఫైనాన్స్ వ్యాపారం ముసుగులో బోర్డులు తగిలించి నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున వాహనాలను కొనుగోలు చేసి విక్రయిస్తున్న వ్యాపారులు పెచ్చుమీరుతున్నారు.



అమ్మకాలకు సిద్ధంగా ఉన్న సెకండ్ హేండ్ వాహనాలు

'దొంగ' వాహనాలే అధికం!

ఇటీవల కాలంలో చోరీ చేసిన వాహనాలను తక్కువ ధరకు అమ్మే ముఠాలు పట్టణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఇలాంటి వాహనాలను కొందరు వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి సైతం అక్రమంగా తరలించి దిగుమతి చేసుకుంటున్న వాహనాలను ఇలా మారు వ్యాపారానికి తెరతీస్తున్నారు. వీటికి సరైన పత్రాలు లేకపోవడంతో కొన్నవారు తర్వాత కాలంలో చిక్కుల్లో పడుతున్నారు.

జిల్లాలో ప్రధానంగా..

జిల్లాలో ప్రధానంగా ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, పాలకొల్లు, నరసాపురం, నిడదవోలు, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లో ఆటో ఫైనాన్స్ వ్యాపారం విస్తరించింది. దాదాపు 10 వేల మంది మారు వ్యాపారం చేస్తున్నట్టు అంచనా. వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి సంఘవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే అవకాశాలు ఉండటంతో అసలు యజమానులు ఇరుక్కుంటున్నారు. మరోవైపు అంత సొమ్ము వెచ్చించి కొనుగోలు చేసినా యాజమాన్య హక్కులు మారకపోవడంతో కొన్నిసార్లు వాహనాలను వదులుకునే పరిస్థితితో పాటు కేసుల్లో చిక్కుకోవాల్సి వస్తోంది. పోలీసుల తనిఖీల్లో చోరీ వాహనం అని తేలిన తర్వాత అవాక్కవుతున్నారు. రవాణా వాహనాలకు సంబంధించి ఈ నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నా కార్లు, ఆటోలు, ద్విచక్ర తదితర రవాణేతర వాహనాల విషయంలో బదిలీ ప్రక్రియ సక్రమంగా సాగడం లేదు. రవాణా శాఖ అధికారులు, పోలీసులకు ఇలాంటి వివాదాలతో వస్తున్న వాహనదారుల సంఖ్య పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు.

అవగాహన తప్పనిసరి

పాత వాహనం కొనేముందు ఒరిజినల్ ఆర్సీ, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్, చిరునామా ధ్రువీకరణతోపాటు రెండు 29 ఫారాలు, 30 ఫారంపై సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలి. వాహనం విక్రయించిన వారు కొనుగోలుదారు పేరుపై బదిలీ చేయాలి. అయితే చాలా మంది వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వాహనాల కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నారు. కొందరు వాహనదారు నుంచి పత్రాలు తీసుకుంటున్నా, కొనేవారి పేరుతో బదిలీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా మొదటి వాహన యజమాని బలవుతున్నాడు. ట్రాఫిక్ పోలీసులకు సైతం ఈ వ్యవహారం తలనొప్పిగా మారింది. అసలు యజమాని పేరుతో ట్రాఫిక్ చలానాలు వెళుతుండటంతో వారంతా పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. ఎప్పుడో పత్రాలతో సహా తాము వాహనాలు అమ్మేశామని.. చలానాలు తమపేరుతో వస్తున్నాయని వారు వాపోతున్నారు.

పాత వాహనం కొంటున్నారా.. జాగ్రత్త

- పాత వాహనం కొనుగోలు చేసిన వారు వాహనానికి సంబంధించి అసలు రిజిస్ట్రేషన్ కార్డును తప్పకుండా తీసుకోవాలి.
- కార్డుపై ఉన్న ఇంజిన్ నంబర్, చాసిస్ నంబర్ వాహనంపై ఉన్న సంఖ్యలతో సరిపోల్చుకోవాలి. వాటిలో తేడాలు ఉంటే కొనుగోలు చేయకూడదు.
- అన్నీ సరిపోతే అసలు రిజిస్ట్రేషన్ కార్డును కొనుగోలుదారు పేరిట బదలాయించుకోవాలి.
- ధ్రువీకరణ పత్రాలకు నకిలీలు కూడా ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో సీబుక్‌లో నంబర్లు సరిపోయినా మరోసారి పరిశీలించుకుని తక్షణమే వాహన హక్కులను తమ పేరున బదిలీ చేయించుకోవాలి.
- మనం విక్రయించిన వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి తనపేరున బదలాయించుకున్నారా లేదా అని కూడా పరిశీలించుకోవాలి.

యాజమాన్య బదిలీ ప్రధానం



సెకండ్ హేండ్ వాహనం కొనుగోలు చేసినా విక్రయించినా యాజమాన్య బదిలీ ప్రక్రియ ప్రధానం. కేవలం పత్రాలపై సంతకాలు చేసుకుని బదిలీ అయిపోయిందనుకుంటే పొరపాటు, రవాణాశాఖ కార్యాలయంలో నమోదైన వివరాల ఆధారంగానే యాజమాన్య బదిలీ ప్రక్రియ పూర్తయితేనే అధికారికంగా బదిలీ అయినట్టుగా భావించాలి.

– ఎస్ఎస్ఎస్‌యూ శ్రీనివాస్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, తణుకు

పత్రాలన్నీ ఉండాలి



సెకండ్ హేండ్ వాహనాలు కొనుగోలు చేసినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నిరకాల పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వాహనాలు కొనుగోలు చేయాలి. యాజమాన్య బదిలీ ప్రక్రియ పూర్తికాకపోతే వాహనాల తనిఖీల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కోసారి చోరీ వాహనాలు సైతం తెలియకుండానే వాహనదారులు కొనుగోలు చేస్తున్నారు.

– సీహెచ్ వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్సై, తణుకు

'దండి' విగ్రహాలు తరలిస్తే ఉద్యమిస్తాం

- తణుకులో వైఎస్సార్ సీపీ రాస్తారోకో, ధర్నా
- కార్యకర్త ఆత్మహత్యాయత్నం
- భారీగా మోహరించిన పోలీసులు

తణుకు : పట్టణంలోని రాష్ట్రపతి రోడ్డును ఆనుకుని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దండి మార్చ్ విగ్రహాలను వేరేప్రాంతానికి తరలించడానికి తణుకు మున్సిపల్ అధికారులు చేపట్టిన చర్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. ఇన్నాళ్లు విగ్రహాల తరలింపుపై సందిగ్ధం ఉన్నా చివరికి ఎన్టీఆర్ పార్కు వద్దకు తరలించడానికి చర్యలు ప్రారంభించారు. ఆదివారం భారీస్థాయిలో పోలీసులను మోహరించిన అధికార పార్టీ నాయకులు విగ్రహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టారు. విగ్రహాలను తరలిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తొలుత రాష్ట్రపతి రోడ్డుపై రాస్తారోకో చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం విగ్రహాల వద్ద బైఠాయించి ధర్నా చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ దురుద్దేశంతోనే విగ్రహాలను తరలిస్తున్నారని ఆరోపించారు. గత ఎమ్మెల్యే, ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమూరి వెంకటనాగేశ్వరరావు విగ్రహాలను ఏర్పాటు చేశారనే కారణంతోనే వీటిని తరలిస్తున్నారని విమర్శించారు. గతంలో మున్సిపాల్టీ ఆమోదంతో ఏర్పాటు చేస్తే ఇప్పుడు అదే మున్సిపాల్టీ విగ్రహాలను తరలించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీ సీనియర్ నాయకుడు వి.సీతారాం మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అడ్డువస్తున్నాయనే కారణంతోనే విగ్రహాలను తరలించడం సిగ్గుచేటన్నారు. న్యూఢిల్లీ, గుజరాత్ తర్వాత తణుకులోనే ఇటువంటి విగ్రహాలు ఉన్నాయని, వీటిని తొలగించాలనుకోవడం దారుణమన్నారు. విగ్రహాలను తరలిస్తే ప్రాణత్యాగాలకైనా సిద్ధమని హెచ్చరించారు. పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు ములగాల శ్రీనివాసు, మారిశెట్టి శేషగిరి, పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెన్మత్స రామరాజు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కౌరు వెంకటేశ్వర్లు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఆకుల కిరణ్, మట్టా వెంకటేష్, బొద్దాని శ్రీనివాసు, గుర్రాల నాగేంద్ర, జల్లూరి జగదీష్, అఖిల్‌రెడ్డి, ఎలిపే సరోజిని, ఎదురు పాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



తణుకులో దండి మార్చ్ విగ్రహాల వద్ద ఆందోళన చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

విగ్రహాల వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేస్తున్న సమయంలో పార్టీ కార్యకర్త కె.కృష్ణమూర్తి వంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అప్రమత్తమైన పార్టీ నాయకులు, కార్యకర్తలు అతడిని అడ్డుకున్నారు.

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ అనంత లోకాలకు..

రైలు ఢీకొని మహిళ మృతి



ఆకివీడు : దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మహిళ మృతిచెందిన ఘటన ఆకివీడు రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చెరుకువాడ గ్రామానికి చెందిన తోట కనకదుర్గ (49) అనే మహిళ తన కుమార్తెకు వారం క్రితం వివాహం చేసింది. మొక్కుతీర్చుకునేందుకు విజయవాడ దుర్గమ్మ ఆలయానికి వెళ్లింది. అక్కడ తలనీలాలు సమర్పించి ఆదివారం విజయవాడ నుంచి భీమవరం వచ్చే పాసింజర్ రైలు ఎక్కి ఆకివీడులో దిగింది. రెండో ప్లాట్‌ఫాంపై రైలు ఆగడంతో ఆమె పట్టాలు దాటి మొదటి ప్లాట్‌ఫాం ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా భీమవరం నుంచి వస్తున్న మరో పాసింజర్ రైలు ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె వద్ద ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా ఆకివీడులో ఉంటున్న మృతురాలి కుమార్తెకు రైల్వే పోలీసులు సమాచారం అందించారు. కుమార్తె, అల్లుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఏలూరు (సెంట్రల్) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఏలూరు ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాళ్ల మండలం సీసలి గ్రామానికి చెందిన గుట్టికి నరసింహులు (60) ఈనెల 17న బైక్‌పై ద్వారకాతిరుమల వెళ్లి తిరిగి వస్తుండగా భీమడోలు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన నరసింహులును ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు.

పశ్చిమగోదావరి | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

అక్టోబరులో విద్యార్థులకు సామర్థ్య పరీక్ష

- జాతీయ స్థాయిలో నేషన్ అఛీవ్‌మెంట్ సర్వే
- 3, 5 ,8 తరగతుల విద్యార్థులకు అంచనా పరీక్ష
- నేటి నుంచి గురువులకు టెలీ కాన్ఫరెన్స్‌లు

నిడమర్రు : సర్కారు బడుల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యాలు వాళ్లు చదువుతున్న తరగతికి ఏమేరకు అనుగుణంగా ఉన్నాయి అనే విషయాన్ని గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం అంచనా పరీక్షను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు దేశవ్యాప్తంగా 3, 5, 8 తరగతుల విద్యార్థులకు అక్టోబరులో జాతీయ సాధన సర్వే –2017 (నేషనల్ అఛీవ్‌మెంట్ సర్వే) జరగనుంది. ఈ సర్వేను 'నాస్' పేరుతో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ విద్యాపరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) చేపట్ట నుంది. ఆవివరాలు తెలుసుకుందాం..

'నేటి నుండి గురువులకు టెలీ కాన్ఫరెన్స్‌లు

నేషనల్ అఛీవ్‌మెంట్ సర్వే పై ముందుగా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు సోమవారం నుండి రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఈనెల 21 నుండి 23వ తేదీ వరకూ టెలీ కాన్ఫరెన్స్‌లు నిర్వహించనున్నారు. ఈ కాన్ఫరెన్స్‌లు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జరుగుతాయి. 21వ తేదీన ఆయా మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న 50 శాతం ఉపాధ్యాయులు టెలీకాన్ఫరెన్స్‌కు హాజరవ్వాలి, మిగిలిన 50 శాతం మంది 22వ తేదీ జరిగే కాన్ఫరెన్స్‌కు హాజరవ్వాలి. ప్రాథమిక స్థాయిలో తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులుపై ఈ ఎచీవ్‌మెంట్ సర్వే ఉంటుంది. 23వ తేదీన యూపీ, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులు బోధిస్తున్న ఉపాధ్యాయులు హాజరవ్వాల్సి ఉంటుంది.



'దసరా సెలవుల అనంతరం 'నాస్' పరీక్ష

దసరా సెలవుల అనంతరం ఆక్టోబరు నెలలో ఈ ఎచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3, 5, 8 తరగతుల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను ఏక కాలంలో ఆయా భాషల్లో ఉమ్మడి ప్రశ్నాపత్రం ద్వారా ఫలితాలను అధికారులు అంచనా వేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రశ్నాపత్రం, ఓఎంఆర్ షీట్‌లు ఎన్‌సీఈఆర్టీ అధికారులే రాష్ట్రాలకు పంపించనున్నారు.

'గురువుల బోధన స్థాయి అంచనా

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బోధన స్థాయి సైతం ఈ సర్వే ద్వారా అంచనా వెయ్యవచ్చని విద్యాశాఖాధికారులు భావిస్తున్నారు. జిల్లాలో 26 ప్రభుత్వ పాఠశాలలు, 2,664 జిల్లా /మండల పరిషత్ పాఠశాలలు, 206 మన్సిపల్ స్కూల్స్‌తోపాటు 3 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 3,5,8 తరగతులు చదువుతున్న విద్యార్థులు 1.2 లక్షల మంది వరకూ ఉన్నారు. ఈ సర్వేని జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్వహించనున్నారు.

'నాణ్యమైన విద్యా బోధనే లక్ష్యంగా

నాణ్యమైన విద్యే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే విద్యాహక్కు చట్టంలో మార్పులు చేసింది. పాఠశాలలు అందుబాటులో ఉన్నంత మాత్రాన, పిల్లలు బడికి వచ్చినంత మాత్రాన సరిపోదని, తరగతికి తగిన అభ్యసన సామర్థ్యం కూడా వారికి ఉండాలని నిర్ణయించింది. ఈ అంశాన్ని కూడా విద్యాహక్కు చట్టంలోకి తెచ్చారు. అంటే పరోక్షంగా ఉపాధ్యాయులు కచ్చితంగా పిల్లలకు చదువు చెప్పాలన్నది విద్యాహక్కు చట్టం ప్రధాన లక్ష్యమని అధికారులు చెపుతున్నారు. అంటే పరోక్షంగా ఉపాధ్యాయులు బడికి వెళ్లి పాఠాలు చెప్పగానే సరిపోదని, అంతిమంగా పిల్లలు ఏం నేర్చుకున్నారన్నదే ముఖ్యమని కేంద్రం ప్రభుత్వం భావిస్తున్నట్లు విద్యాశాఖ వర్గాలు చెపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆక్టోబరులో జరిగే ఈ నాస్ సర్వే పరీక్షను పబ్లిక్ పరీక్షల తరహాలో పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

ఉపాధ్యాయులెవ్వరికీ మినహాఇంపులేదు



నాస్ సర్వేపై అవగాహన కల్పించేందుకు సోమవారం నుండి నిర్వహిస్తున్న టెలీకాన్ఫరెన్స్‌లకు సంబంధించిన ప్రతి ఉపాధ్యాయుడు తప్పని సరిగా హాజరవ్వాలి, ఎవ్వరికీ ఏవిధమైన మినహాయింపు లేదు. హాజరైన వారి నుండి బయోమెట్రిక్ హాజరు తీసుకుంటాం. ప్రతి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల్లో 50 శాతం సోమవారం, మిగిలిన వారు మంగళవారం హాజరవ్వాలి.

– మద్దూరి సూర్యనారాయణమూర్తి, ఉపవిద్యాశాఖాధికారి, భీమవరం

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

ఏలూరు వాతావరణం

గరిష్ఠం : 30.2 | కనిష్ఠం : 24.7

నేడు : పిల్ల గాలులు వీస్తాయి. ఓ మోస్తరు వేడి ఉక్కపోత. ఉదయం, సాయంత్రం, రాత్రి వాతావరణం ఆహ్లాదం. ఆకాశం మేఘావృతం. గరిష్ఠం 32 డి.సె. కనిష్ఠం 25 డి.సె.

రేపు : ఓ మోస్తరు గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం. పగలు వేడి, ఉక్కపోత. ఉదయం కూడా ఓ మోస్తరు వేడి వాతావరణం. గరిష్ఠం 33 డి.సె. కనిష్ఠం 26 డి.సె.

బుధవారం : కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉంది. పిల్ల గాలులు వీయవచ్చు. పగలు వేడి, ఉక్కపోత. ఆకాశం మేఘావృతం. గరిష్ఠం 33 డి.సె. కనిష్ఠం 26 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

తాడేపల్లిగూడెం రైల్వే సమాచారం

విజయవాడ వైపు

12739 విశాఖపట్నం– సికింద్రాబాద్	00:13	12863 హౌరా – యశ్వంత్‌పూర్	14:28
12703 హౌరా – సికింద్రాబాద్	01:09	57226 విశాఖపట్నం– విజయవాడ	14:41
11020 భువనేశ్వర్–ముంబై(సీఎస్‌టీ)	02:33	13351 ధన్‌బాద్ టాటానగర్– అలెప్పీ	15:28
67262 రాజమండ్రి – విజయవాడ	04:43	12717 విశాఖపట్నం– విజయవాడ	16:19
57272 రాయగడ – విజయవాడ	05: 00	18047 హౌరా –వాస్కోడిగామా	16:27
57232 కాకినాడపోర్ట్ – విజయవాడ	07:11	18463 భువనేశ్వర్– బెంగళూరు సిటీ	16:56
17206 కాకినాడ – సాయినగర్	07:58	17488 విశాఖపట్నం– తిరుపతి	18:05
12841 హౌరా – చెన్నై సెంట్రల్	08:16	12839 హౌరా – చెన్నై సెంట్రల్	18:16
18645 హౌరా–హైదరాబాద్	08:27	12842 చెన్నై సెంట్రల్ –హౌరా	18:40
12805 విశాఖ – సికింద్రాబాద్	09:56	67299 రాజమండ్రి– విజయవాడ	18:23
57258 కాకినాడ – తిరుపతి	10:23	12861 విశాఖపట్నం– నిజాముద్దీన్	19:00
17221 కాకినాడ –లోకమాన్య	10:28	12727 విశాఖపట్నం– హైదరాబాద్	21:28
17240 విశాఖపట్నం– గుంటూరు	11:29	12737 కాకినాడ – సికింద్రాబాద్	22:24
12803 విశాఖపట్నం–నిజాముద్దీన్	11:53	12830 భువనేశ్వర్ – చెన్నై	22:06
22807 సంత్రాగచ్చి – చెన్నై	11:57	18509 విశాఖపట్నం– నాందేడ్	23:20

విశాఖపట్నం వైపు

12728 హైదరాబాద్–విశాఖపట్నం	00:40	12864 యశ్వంత్‌పూర్–హౌరా	10:58
12740 సికింద్రాబాద్–విశాఖపట్నం	03:13	17238 గుంటూరు– విశాఖపట్నం	11:13
18048 వాస్కోడిగామా– హౌరా	04:17	12804 నిజాముద్దీన్–విశాఖపట్నం	12:38
12738 సికింద్రాబాద్– కాకినాడ పోర్టు	04:38	12806 సికింద్రాబాద్–విశాఖపట్నం	14:58
17487 తిరుపతి – విశాఖపట్నం	04:58	57257 తిరుపతి– కాకినాడ పోర్టు	15:03
18510 నాందేడ్ – విశాఖపట్నం	05:13	11019 ముంబై– భువనేశ్వర్	15:38
12829 చెన్నై– భువనేశ్వర్	05:33	22808 సంత్రాగచ్చి–చెన్నై	15:48
67300 విజయవాడ– రాజమండ్రి	06:58	12842 చెన్నై–హౌరా	16.38
12718 విజయవాడ – విశాఖపట్నం	07:22	17205 సాయినగర్‌షిర్డీ–కాకినాడ టౌన్	16: 58
12840 చెన్నై – హౌరా	07:58	18646 హైదరాబాద్ – హౌరా	18:14
18464 బెంగళూరు– భువనేశ్వర్	08:13	57231 విజయవాడ– కాకినాడ పోర్టు	19:23
12864 నిజాముద్దీన్ – విశాఖపట్నం	08:23	67261 విజయవాడ–రాజమండ్రి	20:43
13352 అలెప్పీ–టాటానగర్	08:48	12704 సికింద్రాబాద్–హౌరా	22:59
17222 లోకమాన్యతిలక్–కాకినాడ	10:24	57271 విజయవాడ–రాయగడ	23:19
57225 విజయవాడ–విశాఖపట్నం	10:52		

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2



హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

కొబ్బరి ధరలు పాలకొల్లు



పాత కాయ
(వెయ్యింటికి) రూ. 9,800

కొత్త కాయ
(వెయ్యింటికి) రూ. 9,000

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంత్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



కైలాసవనంగా పెనుగొండ శ్మశానం

దాత ఔదార్యంతో పూర్తి కావస్తున్న పనులు

పెనుగొండ : చిట్టడవిని తలపిస్తూ భరించలేనంత దుర్గంధంతో ఉండే పెనుగొండ శ్మశానం ఓ దాత ఔదార్యంతో కైలాసవనంగా రూపాంతరం చెందుతోంది. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకుండా మేజర్ పంచాయతీ అయిన పెనుగొండలో శ్మశానం సమస్యల వలయంలో అల్లాడుతుండేది. ఆఖరి మజిలీకి కనీసం అరడుగుల స్థలం లేకుండా వ్యాపించిన గుబురు పొదలు, శ్మశానానికి వచ్చిన వారు ఎపుడు వెళ్లిపోదామా అనిపంచేలా దుర్వాసనలు వెదజల్లుతుండేది. అంత్యక్రియలు నిర్వహించిన తరువాత స్నానం చేసేందుకు నీటి వసతి లేక నానా అవస్థలు పడేవారు. స్నానాలకు రెండు కిలోమీటర్ల దూరంలోని నర్సాపురం కాలువకు వెళ్లాల్సి వచ్చేది. ఈ పరిస్థితిల్లో రెండేళ్ల కిత్రం గ్రామ కమిటీగా కొందరు ఏర్పడి శ్మశానాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించారు. జమిందారులు ఉన్నా ఎవరూ ఉదార స్వభావం చూపించకపోవడంతో రూ.మూడు లక్షలతో కొద్దిపాటి పనులు నిర్వహించి వదలేశారు. పెనుగొండకు చెందిన ఇనుము వ్యాపారి కముజు నాగరాజు శ్మశాన అభివృద్ధికి ముందడుగు వేశారు. దాతలు ఎవరూ ముందుకు రాకపోయిన సొంత సొమ్ములతో అభివృద్ధి పనులు ప్రారంభించి కైలాస వనంగా తీర్చిదిద్దడానికి వారం రోజులుగా శ్రమిస్తున్నారు. విద్యుత్ సదుపాయం లేకపోవడంతో జనరేటర్లు ఏర్పాటు చేసి మరీ సుందరవనంగా తీర్చిదిద్దేందుకు పనులు ప్రారంభించారు. పొదలను తొలగించి చుట్టూ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దీంతోపాటు మధ్యలోనే నిలిచిపోయిన విశ్రాంతి షెడ్ పనులు పునః ప్రారంభించారు. షవర్లు, నీటి సదుపాయం ఏర్పాటుచేస్తున్నారు. శివుని ప్రతిమను ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల్లోనే లేనంత బాగా ఈ శ్మశానాన్ని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు.



చిట్టడవిని తలపించిన పెనుగొండ శ్మశానం ఇపుడు ఇలా..

శక్తి మేరకు తీర్చుదిద్దుతా



ఇటీవల కాలంలో పలువురి అంత్యక్రియలకు హాజరయ్యా. శ్మశానం దుస్థితి చూసి చలించిపోయా. ఆఖరి మజిలీలో కనీసం మనశ్శాంతి కలుగ చేయటానికి ప్రయత్నిస్తున్నా. నా శక్తి మేరకు కైలాస వనంగా తీర్చిదిద్దుతాను.

– కముజు నాగరాజు, ఇనుము వ్యాపారి, పెనుగొండ

అవినీతిలో వృద్ధి చెందిన చంద్రబాబు

- వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్

పెనుగొండ : రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం మాని, ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతిలో వృద్ధి చెందారని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ విమర్శించారు. ఆయన పెనుగొండలో ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచి అవినీతి, నీచ రాజకీయాలు చేయడం ప్రారంభించారన్నారు. రాష్ట్రం లో ప్రాజెక్టుల నిర్మాణంలో అవినీతి కంపు అని,, అవినీతే తప్ప ఎక్కడా ప్రాజెక్టులు పూర్తి కావడం లేదన్నారు. మూడేళ్లుగా టీడీపీ ప్రభుత్వం మట్టి నుంచి ఇసుక దాకా, మద్యం, ఇరిగేషన్, గుడి భూములు, రాజధాని, విశాఖ భూములు అన్నింటిలోనూ అవినీతి కి పాల్పడ్డ ఘనుడన్నారు. రాయలసీమకు ప్రాజెక్టుల నిర్మాణం ద్వారానే తాగు, సాగు నీరు అందివ్వగలమని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారన్నారు. కానీ చంద్రబాబు మూడేళ్లు గడిచినా గాలేరు నగరి, హంద్రినీవా, తెలుగు గంగ ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయారన్నారు. కనీసం గుండ్రేవుల ప్రాజెక్టునూ పూర్తి చేయలేదన్నారు. రాయల సీమలో కేసీ కెనాల్ కింద పంటలు ఎండిపోవడానికి చంద్రబాబే కారణమన్నారు. ఇప్పటివరకూ కనీసం వెయ్యి ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేక పోయారన్నారు. ఏడాదిలోనే తెలంగాణలో సాగు విస్తీరణ పెరిగితే, రాష్ట్రం లో గణనీయంగా తగ్గిపోయిందన్నారు. చంద్రబాబు పాలనకు ఇది దర్పణమన్నారు. చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. మరోసారి మోసం చేసేందుకు నంద్యాలలో తిరుగుతున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వసనీయతకు మారుపేరన్నారు. పార్టీలోకి వచ్చిన టీడీపీ ఎమ్మెల్సీని ఆయన రాజీనామా చేయించారన్నారు.

వైద్యాధికారులను నియమించాలి

ఆచంట : ఆచంటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో డాక్టర్ల కొరతతో వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వైట్ల కిషోర్‌కుమార్ ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో కేవలం ఇద్దరి వైద్యాధికారులు ఉన్నారన్నారు. ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న గైనకాలజీ పోస్టు భర్తీ చేయకపోవడంతో మహిళలు కాన్పులకు తీవ్ర అవస్థలు పడుతున్నారని, తక్షణమే ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

ఆచంట : ఆచంట–శేషమ్మచెరువు ఆర్ అండ్ బీ రహదారి శిథిలావస్థకు చేరుకుందని, తక్షణమే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆచంట ఏరియా రైతు సంఘం నాయకులు తమ్మినీడి ఆదినారాయణ, నెక్కంటి కృష్ణమూర్తి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండేళ్ల నుంచి రహదారి పరిస్థితి దిగజారిందని, పెద్ద గోతులతో ప్రయాణీకులతోపాటు, రహదారి వెంబడి ఉన్న వేలాది ఎకరాల రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులు తరలించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఆచంట-మార్టేరు మధ్య ఇంటర్ సర్వీసులు నడపాలి

ఆచంట : మార్టేరు–ఆచంట గ్రామాల మధ్య ఆర్టీసీ ఇంటర్ సర్వీస్ బస్సులు నడపాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌వీఎన్ శర్మ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆచంట నుంచి ప్రతి రోజు విద్యార్థులు ఉన్నత విద కోసం మార్టేరు చేరుకుని అక్కడినుంచి పెనుగొండ, తణుకు, పాలకొల్లు వంటి పట్టణాలకు వెళుతుంటారని తెలిపారు. మార్టేరు చేరుకోవడానికి ఆర్టీసీ బస్ సర్వీసులు తగినన్ని లేక విద్యార్థులు ప్రైవేట్ వాహనాలపై ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు బస్‌పాస్‌లు తీసుకున్నా ప్రయోజనం ఉండటం లేదని, తక్షణమే అధికారులు స్పందించి ఆచంట–మార్టేరు మధ్య ఇంటర్ సర్వీసులు నడపాలని కోరారు.

వెలిసిన మరో జాతీయ నేత విగ్రహం

పెనుగొండ : పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో మరో జాతీయ నేత బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వెలిసింది. ఇప్పటికే ఈ నెల 14 అర్ధరాత్రి భగత్‌సింగ్ విగ్రహాన్ని, 15వ తేదీ అర్ధరాత్రి అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రాత్రివేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు జాతీయ నాయకులు విగ్రహాలు పెడుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ తరుణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇక్కడ ఎటువంటి విగ్రహాలు పెట్టనివ్వకుండా రాత్రి వేళల్లో రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం సమయంలో కొందరు వ్యక్తులు ఒక్కసారిగా గాంధీ బొమ్మల సెంటర్‌లో ప్రత్యక్షమై బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వెళ్లిపోయారు. దీంతో పరిసర ప్రాంతాలకు చెందిన వారంతా ఒక్కసారిగా గాంధీ బొమ్మల సెంటర్ వద్ద గుమిగూడారు. సమాచారం అందుకున్న పెనుగొండ ఇన్‌చార్జి సీఐ జి.సత్యనారాయణ ఘటనా ప్రాంతాన్ని పరిశీలించి వెళ్లారు. ఈ సంఘటనతో గాంధీ బొమ్మల సెంటర్‌లో పోలీసుల గస్తీ విస్తృతం చేశారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో విద్వేషాలు రెచ్చగొట్టడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలు పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.



గాంధీ బొమ్మల సెంటర్లో ఆదివారం ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ విగ్రహం

మల్లిపూడి రహదారికి మోక్షం ఎప్పుడో !

పెనుమంత్ర : నత్తారామేశ్వరం–తణుకు ఆర్ అండ్‌బీ రహదారికి మోక్షం కలిగించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మల్లిపూడి రోడ్డుగా పిలిచే ఈ రహదారి దశాబ్దం నుంచి అభివృద్ధికి నోచుకోవడం లేదు. పెనుమంత్ర మండలంలోని పలు గ్రామాల ప్రజలకు నిత్యం ఎంతో అత్యవసరమైన ఈ రహదారిపై ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్ర అలక్ష్యం చూపుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ప్రధానంగా మల్లిపూడి, జుత్తిగ, ఎస్.ఇల్లిందలపర్రు గ్రామాల వద్ద రహదారి బాగా పాడైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మల్లిపూడిలో గోతులమయమైన నత్తారామేశ్వరం–తణుకు ఆర్ అండ్ బీ రోడ్డు

పాడి-పంట

ఆయిల్‌పామ్‌పై తెగుళ్ల ఉధృతి

దిగుబడిపై ప్రభావం.. జిల్లాలో 57వేల హెక్టార్లలో సాగు

పెరవలి :

జిల్లాలో వరి తరువాత అధికంగా ఆయిల్‌పామ్ సాగవుతోంది. జిల్లాలో 56, 860 హెక్టార్లలో ఈ పంట ప్రస్తుతం సాగవుతోంది. 43వేల హెక్టార్ల నుంచి గెలలు ఉత్పత్తి అవుతూ సంవత్సరానికి 1,86,000 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోంది. ఈ పంటపై వివిధ రకాల తెగుళ్ళు, పురుగుల దాడి ఉధృతమవడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోందని, వెంటనే సస్య రక్షణ చర్యలు చేపట్టాలని తణుకు ఉద్యానవన అధికారి ఎస్.నీలిమ తెలిపారు. తెగులు సోకినప్పుడు రైతులు తీసుకోవాల్సిన చర్యలను, ఎరువుల యాజమాన్య విధానాన్ని ఆమె వివరించారు.





సంచి పురుగు సోకి దెబ్బతిన్న ఆయిల్‌పామ్ మొక్క, ఎస్. నీలిమ ఉద్యానవన అధికారి, తణుకు

కొమ్ము పురుగు

కొమ్ము పురుగు ఆయిల్‌పామ్ మొక్కలను ఆశించినప్పుడు మొక్కల ఆకులు వి ఆకారంలో కత్తిరించినట్టు ఉంటాయి. పురుగులు భూమిలో ఏర్పడిన పగుళ్లలో నివసిస్తాయి. చెట్టు మొదలులో ఉండే పీచులో ఇవి చేరి పంటకు హాని చేస్తాయి. మువ్వలోకి కూడా ప్రవేశించి మెత్తని పదార్థాన్ని తినివేస్తాయి.

నివారణ చర్యలు

మొక్కల చుట్టూ చెత్తాచెదారం లేకుండా చూడాలి. పురుగును గుర్తిస్తే వీటిమీద కార్బరిల్ మందును 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మువ్వలో పురుగును గుర్తిస్తే వాటిని తీగతో తీసివేసి అది చేసిన రంధ్రానికి 25గ్రాముల కార్బరిల్ మందును 10 గ్రాముల తడి ఇసుకలో కలిపి మువ్వలో పెట్టాలి.

సంచి పురుగు

ఈ పురుగులు శంఖు ఆకారంలో ఉండి ఆకు అడుగుభాగాన చేరతాయి. ఆకులకు రంధ్రాలు చేసి తినివేస్తాయి.

నివారణ చర్యలు

ఈ పురుగులు సోకిన ఆకులను కత్తిరించి తగులబెట్టాలి. మిగిలిన ఆకుల మీదు కార్బరిల్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొవ్వుకుళ్లు తెగులు

తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ తెగులు సోకిన మొక్క పసుపు రంగులోకి మారి మొవ్వ ఆకులను లాగితే తేలికగా వస్తాయి. మొవ్వ లాగిన మొక్క నుంచి తీవ్ర దుర్గంధం వస్తుంది.

నివారణ చర్యలు

తెగులు సోకిన భాగాన్ని శుభ్రం చేసి లీటరు నీటికి కార్బండజిమ్ 1 గ్రాము మందు కలిపి తెగులు సోకిన ప్రాంతమంతా పూయాలి.

గానోడెర్మా కుళ్లు తెగులు

ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు కింద వరుసలో ఎండిపోతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉంటే మొవ్వలోకి చేరి కాండం మొదలు వద్ద కణజాలాన్ని ఆశించడంతో అక్కడ కుళ్లిపోయి చెట్టు చనిపోతుంది.

నివారణ చర్యలు

తెగులు సోకి చనిపోయిన చెట్లను వెంటనే చేను నుంచి తొలగించాలి. తెగులు సోకినట్లు గుర్తించిన వెంటనే ఆ చెట్టు వేరును తీసి ట్రైడీమార్ఫ్ మందును 100 మిల్లీలీటర్లు లీటరు నీటిలో కలిపి ఆ వేరు ద్వారా ఎక్కించాలి. సేంద్రియ ఎరువులను అధికంగా చెట్టు మొదలులో వేయాలి.

గెలకుళ్లు తెగులు

ఈ తెగులు సోకిన గెలలు కుళ్లిపోవడంతో తెల్లని శిలీంధ్రాలతో కనిపిస్తాయి. ఈ తెగులు సోకిన గెలలను వెంటనే నరికివేసి ఆ ప్రాంతంలో కుళ్లిన పదార్థాలను తీసి 0.1శాతం కార్బండజిమ్ మందుతో శుద్ధి చేయాలి. ఇలా చేయడం వల్ల మిగిలిన గెలలకు ఈ తెగులు వ్యాపించకుండా ఉంటుంది.

ఎరువుల యాజమాన్యం

ఆయిల్‌పామ్ మొక్కలకు సంవత్సరానికి రెండు మోతాదుల్లో ఎరువులు అందించాలి. మొదటి మోతాదు జూన్, జూలైలో, రెండో మోతాదు డిసెంబర్, జనవరిలో మొక్కలకు వేయాలి. 3 ఏళ్ల వయస్సు దాటిన ఒక్కో మొక్కకు యూరియా 2కిలోల 600 గ్రాములు, సింగిల్‌ఫాస్పేట్ 3 కిలోల 750గ్రాములు, పొటాష్ 2 కిలోలు, మెగ్నీషియం సల్ఫేట్ 500 గ్రాములు ఏడాదిలో రెండుసార్లు వేయాలి.

చేపలు, రొయ్యల ధరలు (భీమవరంలో..)

వనామీ రొయ్యలు

25 కౌంటు	రూ.530	50 కౌంటు	రూ.375	80 కౌంటు	రూ.285
30 కౌంటు	రూ.440	60 కౌంటు	రూ.325	90 కౌంటు	రూ.265
40 కౌంటు	రూ.420	70 కౌంటు	రూ.305	100 కౌంటు	రూ.245

చేపలు	శీలావతి	రూ.105	కట్ల	రూ.52.50

ఆర్ఎఫ్ఐడీ.. చెత్త సేకరణకు రెడీ

- చెత్త సేకరణలో సాంకేతిక విధానం
- జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో వినియోగానికి సన్నాహాలు
- పారిశుద్ధ్య పనుల్లో పారదర్శకతకు పెద్దపీట
- ప్రతి ఇంటికీ ఆర్ఎఫ్ఐడీ కార్డు
- 350 ఇళ్లు ప్యాకెట్‌గా ఏర్పాటు





భీమవరంలో చెత్త సేకరిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది (ఫైల్)

భీమవరం టౌన్ : జిల్లాలో చెత్త సేకరణలో అధునాతన పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు కసరత్తు జరుగుతోంది. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించారో లేదో తెలుసుకునేందుకు రేడియో ఫ్రీక్వెన్సీ గుర్తింపు కార్డు (ఆర్ఎఫ్ఐడీ) వినియోగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలోని నగరపాలక సంస్థ, ఏడు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలో ఆర్ఎఫ్ఐడీ సాంకేతిక పరిజ్ఞానాన్ని చెత్త సేకరణలో వినియోగించేందుకు కలెక్టర్ భాస్కర్ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఇంటికీ ఆర్ఎఫ్ఐడీ కార్డులు అతికిస్తారు. ఈ విధానంలో 350 ఇళ్లను ఒక ప్యాకెట్‌గా ఏర్పాటుచేస్తారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వద్ద ఫోన్ స్కానర్ ఉంటుంది. రోజూ ఇళ్ల నుంచి చెత్త డబ్బాలు పారిశుద్ధ్య సిబ్బంది తీసుకున్న వెంటనే ఇంటికి అతికించిన ఆర్ఎఫ్ఐడీ కార్డుపై ఫోన్‌ను ఉంచి స్కాన్ చేస్తారు. దీంతో చెత్తను సేకరించారా లేదా అన్నది తక్షణం ఆన్‌లైన్‌లో తెలిసిపోతుంది. ఎక్కడైనా చెత్త సేకరణ సక్రమంగా సాగకపోతే తక్షణం గుర్తించి పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది.

జిల్లాలోని తొమ్మిది పట్టణాల్లో సన్నాహాలు

జిల్లాలోని ఏలూరు నగరపాలక సంస్థ, జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ, ఏడు మున్సిపాలిటీల్లో ఆర్ఎఫ్ఐడీ విధానాన్ని త్వరితగతిన అమలు చేసేందుకు కమిషనర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుగా ఇళ్లను జియోట్యాగ్ చేసిన తర్వాత కొన్ని ఇళ్ల సమూహాన్ని ఒక ప్యాకెట్‌గా నిర్ధారిస్తారు. ఆ తర్వాత ప్రతి ఇంటికీ ఆర్ఎఫ్ఐడీ కార్డు ఏర్పాటు చేస్తారు. ఇళ్ల సమూహాన్ని కొన్ని ప్యాకెట్లుగా విభజించి ఎంతమంది సిబ్బంది అవసరమవుతారో ఆ ఇళ్ల సంఖ్యను బట్టి ఏర్పాటుచేస్తారు. పంచాయతీరాజ్ శాఖ గ్రామాల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తుంది. జిల్లాలోని ఐ.పంగిడి గ్రామంలో కొంతమేర పరిశీలన కూడా చేశారు. అయితే గ్రామాల్లోకంటే ముందుగా మున్సిపాలిటీల్లో ఆర్ఎఫ్ఐడీ విధానాన్ని చెత్త సేకరణలో వినియోగించేందుకు కమిషనర్లు దృష్టిసారించారు.

భీమవరంలో ఇలా..

భీమవరం పట్టణంలో పరిశీలిస్తే రోజుకు 81 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. 28 వేల రెవెన్యూ అసెస్‌మెంట్లు ఉండగా సుమారు 40 వేల ఇళ్లు ఉన్నాయి. వీటన్నింటికీ ఆర్ఎఫ్ఐడీ కార్డులు అతికించాల్సి ఉంది. పారిశుద్ధ్య పనుల నిర్వహణకు 417 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో పర్మినెంట్ సిబ్బంది 143 మంది, కాంట్రాక్ట్ సిబ్బంది 274 మంది ఉన్నారు. మేస్త్రీలు 8 మంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు, హెల్త్ అసిస్టెంట్లు ముగ్గురు, మలేరియా ఫీల్డ్ అసిస్టెంట్ ఒకరు, ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లు 20 మంది, రెగ్యులర్ డ్రైవర్లు 9 మంది ఉన్నారు. చెత్త సేకరణకు 16 ట్రాక్టర్లు, 16 ఆటోలు ఉన్నాయి. ఏటా పారిశుద్ధ్య నిర్వహణకు సుమారు రూ.6 కోట్ల వ్యయం అవుతుంది. ఇదిలా ఉండగా జీఓ 279లో భాగంగానే ఆర్ఎఫ్ఐడీ విధానాన్ని చెత్త సేకరణలో వినియోగిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి.



త్వరలోనే ఆర్ఎఫ్ఐడీ విధానం

చెత్త సేకరణలో ఆర్ఎఫ్ఐడీ విధానాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం. ఇప్పటికే భీమవరంలో 12 వేల ఇళ్లు జియో ట్యాగ్ చేసి జిల్లాలో ముందంజలో ఉన్నాం. 350 ఇళ్లను ఒక ప్యాకెట్‌గా ఏర్పాటు చేస్తున్నాం. జియోట్యాగ్ పూర్తయిన తర్వాత ప్రతి ఇంటికీ ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్ ఏర్పాటు చేస్తాం. నూతన సాంకేతిక విధానంతో చెత్త సేకరణ ఎక్కడైనా ఆలస్యం జరిగితే తక్షణం ఆన్‌లైన్‌లో తెలుస్తుంది. సిబ్బంది చెత్త సేకరణ సక్రమంగా చేస్తున్నారో లేదో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సరిదిద్దేందుకు అవకాశం ఉంటుంది.

– సీహెచ్ నాగనర్సింహరావు, మున్సిపల్ కమిషనర్, భీమవరం

చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి

ఎస్పీ రవిప్రకాష్

ఏలూరు (సెంట్రల్): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్పీ ఎం.రవిప్రకాష్ సూచించారు. ఈనెల 25లోపు సంబంధిత డీఎస్పీ కార్యాలయం నుంచి అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిబంధనలు ఇలా..

- ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక చవితి వేడుకలను నిర్వహించేందుకు పోలీసులు, నగరపాలకసంస్థ, మున్సిపాలిటీ, పంచాయతీ, విద్యుత్ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలి.
- ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహం పెట్టే ప్రదేశం, కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమర్పించాలి. మైక్, సాంస్కృతిక కార్యక్రమాలకు, విగ్రహ ఎత్తు, బరువు, కార్యక్రమాలు నిర్వహించే రోజులకు సంబంధించి సంబంధిత డీఎస్పీ అనుమతులను తీసుకోవాలి.
- విగ్రహం 15 అడుగులకు మించి ఉంటే ఆర్ అండ్ బీ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి. ఆ అనుమతి పత్రాన్ని పోలీసు అధికారులకు సమర్పించాలి.
- నిమర్జనానికి వెళ్లే దారి, తేదీ, సమయం వంటి వివరాలు తప్పనిసరిగా పోలీసులకు తెలియజేయాలి.
- ఉత్సవ కమిటీ వారు పెట్టే మైక్ 10 డిసిబుల్స్‌కు మించకూడదు. అనుమతి ఇచ్చిన సమయంలోనే మైక్‌ను ఉపయోగించాలి. అసభ్యకరమైన పాటలు, కార్యక్రమాలు నిషేధం.
- వివాదస్పద స్థలాలు, సమస్యాత్మక ప్రాంతాలు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వరు.

జిల్లా రచయితల సంఘం కార్యవర్గం ఎన్నిక

ఏలూరు (ఆర్ఆర్ పేట) : జిల్లా తెలుగు రచయితల సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా నున్నా అంజారావు, ప్రధాన కార్యదర్శిగా నాగాస్త్ర, కోశాధికారిగా బరకు, ఉపాధ్యక్షులుగా కోసూరి గాంధీ, కానూరి బదరీనాథ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వీఎల్ ప్రకాశరావు, సంయుక్త కార్యదర్శులుగా దేవరకొండ వెంకటేశ్వర్లు, ఎస్‌కే సుభాన్ ఆలీ, కార్యవర్గ సభ్యులుగా లంకా వెంకటేశ్వర్లు, ఎస్‌వీ రామశాస్త్రి, పుష్పరాజు, మెట్టా నాగేశ్వరరావు, జుజ్జూరి వేణుగోపాల్, సత్యవతి, గౌరవాధ్యక్షుడిగా ఉపాధ్యాయుల రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ ప్రధాన కార్యదర్శి నాగాస్త్ర మాట్లాడుతూ ఈనెల 29న నూతన కమిటీ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తామన్నారు.

గోదావరిలో యువకుడు గల్లంతు

కొవ్వూరు: గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం విజ్ఞానపురం గ్రామానికి చెందిన కనపర్తి సురేంద్ర (20) అనే యువకుడు ఆదివారం సాయంత్రం కొవ్వూరులోని గోష్పాదక్షేత్రం వద్ద గోదావరిలో స్నానానికి దిగి గల్లంతయ్యాడు. గౌరీపట్నం మేరీమాత ఆలయానికి బస్సులో వచ్చిన 24 మంది గోదావరిలో పుణ్యస్నానాల కోసం వచ్చారు. ఇటీవల సురేంద్ర టాటా ఏస్ ఆటో కొనుగోలు చేయగా మొక్కు చెల్లించుకునే నిమిత్తం స్నేహితులతో కలిసి గౌరీపట్నం వచ్చినట్టు తెలిసింది. అగ్నిమాపకశాఖ అధికారి కె.సత్యానందం ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

తమ్మిలేరులో మత్స్యకారుడు..

చింతలపూడి: చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం సమీపంలోని తమ్మిలేరులో గల్లంతయ్యాడు. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని ప్రగడవరానికి చెందిన వాసబోయిన సత్యం చేపలు పడుతుంటాడు. రోజూ మాదిరిగా నాగిరెడ్డిగూడెం సమీపంలోని తమ్మిలేరు ప్రాజెక్టుకు చేపల వేటకు వెళ్లాడు. జలాశయంలోకి దిగిన సత్యం కొద్దిసేపటికి ప్రవాహం వేగానికి కొట్టుకుపోయాడు. అగ్నిమాపక శాఖ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. టి.నరసాపురం ఎస్సై కె.నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రాజెక్ట్ వద్ద పరిస్థితి సమీక్షిస్తున్నారు. నాలుగు రోజులుగా వర్షాలతో తమ్మిలేరులోకి భారీగా వరద నీరు వచ్చిచేరుతోంది.

48 కిలోల గంజాయి స్వాధీనం

- ఏలూరు పరిసర ప్రాంతాల్లో తనిఖీలు
- 'సాక్షి' కథనంతో మెరుపు దాడులు



ఏలూరులో తనిఖీలు చేస్తున్న పోలీసులు



స్వాధీనం చేసుకున్న గంజాయి

ఏలూరు (సెంట్రల్): జిల్లా ఎస్పీ రవిప్రకాష్ ఆదేశాల మేరకు ఏలూరు పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఆదివారం సెర్చ్ (తనిఖీ) నిర్వహించారు. సుమారు 48 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వట్లూరు హౌసింగ్ బోర్డు కాలనీ, త్రీ టౌన్ ప్రాంతంలోని పలు అనుమానాస్పద ఇళ్లలో తనిఖీలు చేశారు.

'సాక్షి' కథనంతో..

కళాశాల విద్యార్థులు లక్ష్యంగా నడుస్తున్న గంజాయి అమ్మకాలపై 'సాక్షి'లో ఆదివారం 'సండే గంజాయ్' శీర్షికన ప్రచురించిన కథనంతో పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఏలూరులోని సత్రంపాడు పాత లా కళాశాల వెనుక ఉన్న మూడు ఇళ్లలో గంజాయి అమ్ముతున్నారనే సమాచారంతో ఆకస్మిక తనిఖీలు చేశారు. దీనిని గుర్తించి గంజాయి విక్రయించేవారు పరారయ్యేందుకు ప్రయత్నించగా ఓ మహిళను అదుపులోకి తీసుకుని, సుమారు 48 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సత్రంపాడు యాదవ్‌నగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రికార్డు లేని రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సీఐలు ఆడపా నాగమురళీ, దుర్గాప్రసాద్ ఎస్సైలు ఎ.పైడిబాబు, నరహరశెట్టి రాంకిషోర్ బాబు, కె.రామారావు, రామకృష్ణ, రామకోటేశ్వరరావు, ఎంవీ సుభాష్, గంగాధర్ పాల్గొన్నారు.

నిరంతర తనిఖీలు: డీఎస్పీ గోగుల

నేరాలు, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేలా జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలని, పిల్లల వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.

పటిష్టంగా 'డిజిటల్ లిటరసీ'

ఏలూరు (సెంట్రల్): జిల్లాలో ప్రతి మహిళా సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో డిజిటల్ లిటరసీ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని మెప్మా పీడీ డాక్టర్ ఎన్.ప్రకాశరావు తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శాంతినగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో వయోజక నిరక్షరాస్యులకు ప్రాథమిక స్థాయి పరీక్ష నిర్వహించారు. పరీక్షల తీరును పీడీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో జిల్లాను సంపూర్ణ అక్షర గోదావరిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని సాధించడానికి జిల్లాలో 140 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా 5,316 మంది మహిళలు హాజరయ్యారని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం 72 శాతం అక్షరాస్యత ఉందని, నూరు శాతం చేయడమే లక్ష్యమన్నారు. కార్పొరేటర్ కేతినేడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి మృత్యుఒడిలోకి..



పరగడ వెంకటేశ్వరావు మృతదేహం

బుట్టాయగూడెం : దైవ దర్శనానికి వెళ్లి వస్తూ బైక్ అదుపుతప్పి పడిపోవడంతో గిరిజనుడు మృతిచెందిన ఘటన మండలంలోని పందిరిమామిడిగూడెంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పడమర రేగులకుంటకు చెందిన పరగడ వెంకటేశ్వరరావు (45) ఆదివారం గుబ్బల మంగమ్మ ఆలయానికి బైక్‌పై వెళ్లాడు. దర్శనానంతరం తిరిగి వస్తుండగా పందిరిమామిడిగూడెంలో వాహనం అదుపుతప్పి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై పి.కాళీచరణ్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.



నాన్ టెరిబుల్ ఆల్బమ్

అపురూపం.. ఆల్బమ్

- మ్యాక్స్ నుంచి కరిజ్మాకు మారిన ప్రస్థానం
- రూ.15 వేల నుంచి లక్షన్నర పలుకుతోన్న వైనం

తాడేపల్లిగూడెం రూరల్ :

గత స్మృతుల అమరిక ఆల్బమ్. ఇదొక అపురూప దృశ్యకావ్యం. నాటి ఫొటోఫ్రేమ్ నుంచి నేటి నాన్ టెరిబుల్ ఫొటో ఆల్బమ్ వరకు ఏదైనా.. అన్ని చిత్రాలకు ఇదొక వేదిక. ఒకరి నుంచి అందరూ అనే భావాన్ని కలిగించే సుమధుర దృశ్య విపంచిక. మారుతున్న టెక్నాలజీకనుగుణంగా ఆల్బమ్‌లో ఎన్ని రకాలు వచ్చినప్పటికీ దాని క్రేజే వేరుగా పెద్దలు చెబుతుంటారు.

ఒకనాడు 500 రూపాయలు విలువ చేసి ఆల్బమ్ కొనుగోలు చేసి ఫొటోలను దాచి పెట్టడం విశేషంగా చెప్పుకునేవారు. తదుపరి వరుసలో పేస్టింగ్ ఆల్బమ్ నిలుస్తుంది. దీని ధర రూ.2,500 నుంచి రూ.5 వేల వరకు ఉండేది. అనతికాలంలో గ్లాజీ, నాన్ టెరిబుల్(కరిజ్మా) ఫొటో ఆల్బమ్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఫొటోలు ప్రింట్ వేసుకుని ఆల్బమ్‌లో అతికించుకోవలసిన శ్రమ తప్పింది. నేరుగా ఫొటోతో ఆల్బమ్ ప్రింట్ వేసి ఇస్తారు. ఈ విధానం కొంత ఖర్చుతో కూడుకున్నది. అయినప్పటికీ ప్రస్తుతం ఇది ఎంతో ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. కానీ సామాన్య, మధ్య తరగతి ప్రజానీకానికి ఇవి అందుబాటు ధరల్లో లేవనే చెప్పాలి. గ్లాజీ, నాన్ టెరిబుల్ ఆల్బమ్(షీట్లు, రకాన్ని బట్టి) 15 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా ఈ రంగంపై ఆధారపడి ఎందరో ఉపాధిని పొందుతున్నారు.


మ్యాక్సీ ఆల్బమ్



గ్లిట్టర్ వెరైటీ ఆల్బమ్


ఇంటిపై బూడిద గుమ్మడి పాదులు

ఆమె పేరు బోళ్ల నాగమణి. వెంకట్రాయపురానికి కొత్త కోడలు. మె
గూరలకు ఇబ్బంది పడింది. ఇంట్లో పండే కూరలతోనే సరిపెట్టుకో
బెంగపడింది. రానురాను ఇరుగుపొరుగు పరిచయం అయ్యారు

పొరుగింట పుల్లకూర.. ఇంటింట కా

పెరవలి : కలిసి ఉంటే కలదు సుఖం అనే నానుడి మండలంలోని వెంకట్రాయపురం గ్రామానికి సరిపోతుంది. ఈ గ్రామంలో అందరూ కూరగాయలను స్వయంగా పండించుకుంటూ స్వయం పోషణ సాధించారు. ఇంటి ముందు జానెడు జాగా ఉందంటే అందులో ఏదో ఒక కూరగాయ మొక్క ఉండవలసిందే. డాబా ఇళ్లపై పాదులు, ఇంటిచుట్టూ వివిధ రకాల మొక్కలతో కళకళలాడుతూ కనిపిస్తుంది గ్రామం. పురుగుమందులనేవి వినియోగించకుండా కేవలం సేంద్రియ ఎరువులతోనే వీటిని సాగు చేస్తున్నారు.

పెరటి సాగు మొదలైందిలా..

మనిషి అవసరం ఏ పనైనా చేయిస్తుందనేది ఈ గ్రామాన్ని చూస్తే తెలుస్తుంది. కూరగాయలతో పాటు ఏ వస్తువు కావాలన్నా సుమారు 5 కిలోమీటర్ల దూరంలోని పెరవలి వెళ్లాల్సిందే. ఐదేళ్ల క్రితం వరకు బస్, ఆటో సౌకర్యం లేని

పరిస్థితి. దీ
వెళ్లి తెచ్చు
ఇళ్ల వద్దనే
వెళ్లినా నేడ
పురుషులం
లందరూ
మని తెలిపి
ఎవరికి ఏ
డమే తప్ప
నుంచి గ్రా
పనస, సపో
ట్టామని తె
న్నాయని చె
లు ఉన్నట్ట

ఒక్క రూపాయి ఖర్చు లేదు



కూరగాయలు కావాలంటే 5 కిలోమీటర్ల దూరంలోని పెరవలి వెళ్లి తెచ్చుకోవాల్సి వచ్చేది. ఈ సమస్య పరిష్కారానికి మహిళలంతా కలసి సామూహిక వ్యవసాయం చేపట్టాం. ఇప్పుడు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కూరగాయలు పండిచుకుంటున్నాం.

-చెల్లింకి సత్యవతి, గృహిణి, వెంకట్రాయపురం

డాబాపై ద్రాక్షపాదు ఎక్కించాం



కూరగాయల సాగుతో పాటు ఇంటి డాబాపైకి ద్రాక్షపాదును ఎక్కించాను. నేడు గుత్తులు, గుత్తులుగా కాస్తున్నది. మేము కొన్ని తిని మిగిలినవి ఇరుగుపొరుగుకు పంచిపెడతాం. పేరుకే గ్రామం అయినా మాకు దొరకని సరుకు అంటూ లేదు.

-కాంద్రేకుల పార్వతి, గృహణి, వెంకట్రాయపురం

విత్తనాలు లభించేలా చూశా



గ్రామంలో కూరగాయల సమస్యను ఉన్నతాధికారులకు వివరించాను. దీంతో స్పందించిన సుస్థిర వ్యవసాయ పథకం అధికారులు 90 శాతం సబ్సిడీపై కూరగాయల విత్తనాలు అందించడం ప్రారంభించారు. ఈ క్రమంలో గ్రామంలోని మహిళలను చైతన్య పరచి సామూహిక కూరగాయల సాగు చేపట్టేలా చూశాను.

-పాటి అనంతలక్ష్మి, వెంకట్రాయపురం

గోవుపాలు గ్లాసుడైనా చాలు

- తల్లిపాలకు సాటిగా.. ఆవుపాలు ప్రసాదం
- ఆకలి తీరుస్తున్న క్షీరప్రసాద పథకం
- ద్వారకాతిరుమల శ్రీవారిక్షేత్రంలో అమలు
- పిల్లల ఆకలి తీరుస్తున్నారని భక్తుల హర్షం

దేవరపల్లి : చినవెంకన్న క్షేత్రానికి వచ్చే చిన్నారులకు దేవస్థానం నూతనంగా ఈ నెల 17న ప్రవేశపెట్టిన క్షీర ప్రసాద పథకం వరమైంది. శేషాచలకొండపై ఉన్న గోసంరక్షణశాలలో దేవస్థానం పోషణలో ఉన్న గోవుల స్వచ్ఛమైన పాలను చిన్నారులకు అందించేందుకు దేవస్థానం సంకల్పించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తల్లిపాలకు సాటిగా గోవు పాలు ఉంటాయనేది ఒక నానుడి కాగా.. అటువంటి స్వచ్ఛమైన పాలు దైవ సన్నిధిలో లభించడం చిన్నారుల అదృష్టంగా వారి తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు కేవలం శ్రీవారి కై ంకర్యాలకు మాత్రమే వినియోగించబడిన గోక్షీరం ఇప్పుడు చంటిబిడ్డల ఆకలిని కూడా తీర్చుతోంది. హిందూమత సంప్రదాయంలో గో క్షీరానికి ఎంతో విశిష్టత ఉంది. అమ్మ పాలు పట్టాలి, లేదంటే గోవుపాలు పట్టాలని పెద్దలు చెబుతుంటారు. అట్టి ఆవు పాలను ఎక్కడా లేని విధంగా ఆలయానికి వచ్చిన పిల్లలకు అందించి, వారి ఆకల్ని తీరుస్తూ అందరి మన్ననలు పొందుతోంది శ్రీవారి దేవస్థానం.

స్వచ్ఛమైన పాలు.. ఆరోగ్యానికి మేలు

సంకరజాతికి చెందిన ఆవుపాలు ప్యాకెట్లలో కలుస్తాయని, అవి దేవతామూర్తుల అభిషేకాలకు కూడా పనికి రావని విద్యావేత్తలు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గోసంరక్షణ ద్వారా లభిస్తున్న స్వచ్ఛమైన పాలను పిల్లలకు వితరణ చేయడం ఆరోగ్యదాయకం అన్నారు.


శేషాచలకొండపైన గో సంరక్షణ శాలలో గోవులు


క్షీర ప్రసాదాన్ని అందుకుంటున్న చిన్నారులు

పాప ఆకలి తీరింది



శ్రీవారి దర్శనార్థం అన్నవరం నుంచి వచ్చాం. పాప ఆకలితో ఏడుస్తుంది. పాలు కావాలంటే కొండ కిందకు వెళ్లాలన్నారు. ఇంతలో దేవస్థానం పిల్లలకు పాలు వితరణ చేస్తోందని తెలిసింది. సిబ్బంది మా పాపకు పాలు అందించారు. పిల్లల ఆకల్ని తీరుస్తున్న ఈ పథకం ఎంతో బాగుంది. ఇలాటి పథకాలు ఊరటనిస్తాయి.

-అడపా వెంకటలక్ష్మి, అన్నవరం, భక్తురాలు

గతేడాది చాలా ఇబ్బంది పడ్డాం



చినవెంకన్న దర్శనార్థం గతేడాది కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి వచ్చాను. అపుడు మా బాబు ఆకలితో ఏడవడాన్ని ఇప్పటికీ నేను మరచిపోలేదు. ఆరోజు ఎంతో ఇబ్బందిపడ్డాం. కొందామంటే పాలు దొరకలేదు. ఈసారి దేవస్థానం పిల్లలకు పాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది.

-కాజా చంద్రశేఖర్, రాజమండ్రి, భక్తుడు

వృద్ధులకు కూడా అందిస్తే బాగుంటుంది



ఆలయానికి వచ్చే పిల్లలకు పాలు అందించాలన్న ఆలయ అధికారుల ఉద్దేశం భేష్. అలాగే సుదూర ప్రాంతాల నుంచి స్వామి దర్శనార్థం వస్తున్న వృద్ధులకు కూడా క్షీరాన్ని అందిస్తే బాగుంటుంది. అధికారులు దీన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి.

-ఎ.లక్ష్మి, గొల్లప్రోలు, తూర్పుగోదావరి జిల్లా

స్పందన బాగుంది



చినవెంకన్న క్షేత్రానికి వచ్చిన పిల్లల ఆకల్ని తీర్చడానికి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గోక్షీరాన్ని ప్రసాదంగా అందిస్తున్నాం. ఈ పథకంపై మంచి స్పందన వస్తోంది. గో సంరక్షణ ట్రస్ట్ ద్వారా ఇలాంటి పథకాలను సునాయాసంగా నిర్వహిస్తున్నాం. పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి.

ఎస్వీ సుధాకరరావు, శ్రీవారి దేవస్థానం ఛైర్మన్

సదాశయంతో ప్రారంభించాం



క్షీరప్రసాద వితరణ పథకాన్ని ఒక మంచి ఆశయంతో ప్రారంభించాం. నిత్యం 20 లీటర్ల పాలను అందిస్తున్నాం. అదే విధంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే శని, ఆదివారాల్లో 50 లీటర్ల పాలను ఈ పథకానికి వినియోగిస్తున్నాం.

-వేంద్ర త్రినాథరావు, ఆలయ ఈవో

...ుదట్లో కాయ ...ోవాలేమోనని ... గ్రామంలో

సామూహిక కాయగూరల పంట గురించి వివరించారు. ఇంటింట కాయగూర.. పొరుగింట పుల్లకూర రుచిని గ్రహించింది. తాజా కాయగూరలు ఇచ్చిపుచ్చుకుంటూ వంటింటిని ఆరోగ్యధామం చేసింది. వివరాల్లోకి వెళ్తే..

...యగూర



ఇంటి వద్ద బెండ మొక్కలను పరిశీలిస్తున్న బోళ్ల నాగమణి

ఇంటింటా పంట.. తీరేను చింత

- సామూహిక కూరగాయల సాగుతో ప్రగతిపథంలో మహిళలు
- జానెడు జాగాను కూడా వదలకుండా సాగుబడి
- స్వయంపోషణ దిశగా వెంకట్రాయపురం
- ఇచ్చుపుచ్చుకునే పద్ధతిలో ఊరట
- రెండేళ్లుగా తోటల పెంపకం
- ఫలవంతమైన ప్రయోగం

గ్రామ ముఖచిత్రం

గ్రామ విస్తీర్ణం- రెండు చ.కి.మీ		
జనాభా	-	1,566
పురుషులు	-	799
స్త్రీలు	-	767
కుటుంబాలు	-	364
సాగుభూమి	-	180 ఎకరాలు

...ంతో కూరగాయలు కావాలంటే నడుచుకుంటూ ...ోవాల్సిందే. దీంతో మహిళల్లో చైతన్యం వచ్చి ...కూరగాయల సాగు ప్రారంభించారు. ఏ ఇంటికి ... అన్ని రకాల కూరగాయలు దర్శనమిస్తాయి. ...దరూ వ్యవసాయ పనులకు వెళ్లిపోతే మహిళ ...సామూహికంగా ఈ కూరగాయలు పండిస్తున్నా...ారు. గ్రామంలో ఉన్న 364 కుటుంబాల వాళ్లం ...కూరగాయలు కావాలన్నా కావాల్సినవి తీసుకోవ... అమ్మకాలు చేయడం లేదని తెలిపారు. రెండేళ్ల ...మంలో జామ, బొప్పాయి, నారింజ, పంపర ...ోటా, దానిమ్మ వంటి పండ్ల సాగు కూడా చేప...లిపారు. అవి ఇప్పుడు ఫల సాయం అందిస్తు...ెప్పారు. గ్రామంలో 50 శాతం ఇళ్లపై ద్రాక్షపాదు ... చెప్పారు.

ఆదాయం లేని పంచాయతీ



గ్రామం చిన్నది. ఆదాయం లేని పంచాయతీ. ఏడాదికి రూ.70 వేలు మాత్రమే పంచాయతీకి ఆదాయంగా లభిస్తోంది. ప్రతి ఇంటి వద్ద కూరగాయల సాగు చేస్తారు. ఎవరికి ఏమి కావాలంటే అవి ఉన్న ఇంటికి వెళ్లి తెచ్చుకుంటారు. అందరూ సమానంగానే అరమరికలు లేకుండా జీవిస్తున్నాం.

–అవిడి సత్యనారాయణ,
సర్పంచ్, వెంకట్రాయపురం



కూరగాయలు ఇస్తున్న మహిళ



డాబాపై ద్రాక్షపాదుతో మహిళ



వంగ మొక్కల నుంచి కాయలు కోస్తున్న యువతి

గోసంరక్షణ ట్రస్ట్ నిర్వహణ వివరాలివీ..

గో సంరక్షణ పథకం ప్రారంభమైన సంవత్సరం -1984

గో సంరక్షణ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ అయిన సంవత్సరం - 2007

గో సంరక్షణ ట్రస్ట్ నిర్వహణ ఖర్చు నెలకు -రూ.10 లక్షలు

గో సంరక్షణశాలలోని మొత్తం గోవులు - 289

పాలిచ్చే గోవులు - 95

ఉదయం లభించే పాలు - 195 లీటర్లు

సాయంత్రం లభించే పాలు - 120 లీటర్లు

మొత్తం రోజుకు లభిస్తున్న పాలు - 315 లీటర్లు

రోజుకు దేవస్థానం వినియోగించే పాలు - 120 లీటర్లు

మిగిలిన పాలు -195 లీటర్లు. విజయ డెయిరీకి విక్రయిస్తున్నారు.

పాల వినియోగం ఇలా.. - శ్రీవారికి సమర్పించే మహానివేదన తయారీకి, ఉపాలయాల్లో ప్రసాదాల తయారీకి, దేవతామూర్తుల అభిషేకాలకు, నిత్యాన్నదాన పథకానికి, క్షీరప్రసాద పథకానికి వినియోగిస్తున్నారు.

పాత్రకు జీవం పోశారు

- ఆకట్టుకున్న ఏకపాత్రాభినయ పోటీలు
- నటనా కౌశలంతో మెప్పించిన కళాకారులు



కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం



ఏకపాత్రాభినయ పోటీల్లో కళాకారుల నటనా కౌశలం

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్) :

తాడేపల్లిగూడెం కళా పరిషత్ నిర్వాహకులు కోపల్లె శ్రీనివాస్ నేతృత్వంలో జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పద్మశ్రీ రేలంగి, ఎస్వీ రంగారావు, టీఆర్ త్యాగరాజు స్మారక జాతీయస్థాయి ఏకపాత్రాభినయ పోటీలను ఆదివారం సాయంత్రం స్థానిక బీవీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించారు. బీవీఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్ధాల వెంకట రామారావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా దాసరి కాశీ విశ్వనాథం ప్రార్థన చేశారు. అనంతరం ఏకపాత్రధారులు తమ నటన చాతుర్యాన్ని ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన జి.సుధకార్‌బాబు యోధ ఏకపాత్ర, బలిజేపల్లికి చెందిన జి.అంజిరెడ్డి అర్జునుడుగాను, సత్రంపాడుకు చెందిన డాక్టర్ రంగారావు దుర్యోధనుడుగాను, ఒంగోలుకు చెందిన పొదలి నాగేంద్రప్రసాద్, కార్యవర్ధిగాను, ఆలపాడుకు చెందిన బి.త్రినాథరాజు దృతరాష్ట్రుడుగాను, పాలకొల్లుకు చెందిన ఐ.వెంకటేశ్వరరావు విభీషణుడుగాను, తాడేపల్లిగూడెంనకు చెందిన ఆవుల వెంకట్రావు తిప్పడుగాను, ఆకివీడుకు చెందిన హనుమంతు పెద్దిరాజు విశ్వామిత్రగాను, హైదరాబాద్‌కు చెందిన వరగాని రాము దశరథుడుగాను, ఏలూరుకు చెందిన లలిత కుమారి రతీదేవిగాను, ఒంగోలుకు చెందిన వెంకటేశ్వరరావు అశ్వత్థామగాను, వీరవాసరంనకు చెందిన గుండా మురళీ కృష్ణ హరిశ్చంద్రగాను తమ నటనతో మెప్పించారు. అలాగే ఏలూరుకు చెందిన షేక్ హమీద్ లంకేశ్వరుడుగాను, హైదరాబాద్‌కు చెందిన ఎం.అర్జునరావు అల్లూరి సీతారామరాజుగాను, చీరాలకు చెందిన వి.వాయునందన శాస్త్రి భక్త రామదాసుగాను, దూబచర్లకు చెందిన యదవల్లి వెంకట్రాజు నక్షత్రకడుగాను, గుంటూరుకు చెందిన గుంటుపల్లి అంజనేయచౌదరి కర్ణుడుగాను, తణుకుకు చెందిన దంపూరి దుర్గాప్రసాద్ రావణబ్రహ్మగాను అలరించారు. ఆహార్యం, వాచకం, వేషధారణ, హావభావాలు, గాంభీర్యాలను పాత్రకు తగ్గ అభినయంలను ప్రధానంగా న్యాయ నిర్ణేతలు బొడ్డేపల్లి అప్పారావు, మురళీ కృష్ణ, ఎం.సత్యనారాయణ, రాజా తాతయ్య, సాంబశివరావులు పరిశీలించారు. పాత్రలకు అనుగుణంగా హార్మోనిస్టు–వై.రమణ, డోలక్–వై.ప్రసాద్, క్యాషియో–టి.ప్రసాద్‌లు సంగీతాన్ని అందించారు. ఏకపాత్రాధారులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, మెడల్, పారితోషికాన్ని అందించడంతోపాటు దుశ్శాలువాతో సత్కరించారు. ఉత్తమ మేకప్‌మన్ ధవళేశ్వరపు పరమేశ్వరరావుకు విశిష్ట గౌరవ పురస్కారం అందజేశారు. బుద్ధాల వెంకట రామారావు మాట్లాడుతూ కళా పరిషత్ ద్వారా కళాకారులకు చేస్తోన్న సేవలను కొనియాడారు. నాటక రంగం నుంచి సినీ రంగంలో అత్యుత్తమ ప్రదర్శనలు చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎస్వీఆర్, రేలంగిలను స్మరించారు.

సిండికేట్‌కు సన్నాహాలు

- భీమవరంలో మద్యం వ్యాపారుల సమావేశం
- ఒకే చోట ఎక్కువగా ఉన్న షాపులను వేరొక చోటకు తరలించే ప్రయత్నం
- సిండికేట్ అయితే ఎక్కువ ధరకు అమ్మకాలు
- ఎక్సైజ్ అధికారులతో కుదిరిన ఒప్పందాలు?



భీమవరం :

జిల్లావ్యాప్తంగా మద్యం వ్యాపారులు సిండికేట్స్‌గా మారడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. దీనికి కొంతమంది ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది నేతృత్వం వహించడం గమనార్హం. కోర్టు ఆదేశాలతో జాతీయ రహదారుల వెంబడి 500 మీటర్ల లోపు మద్యం, బార్‌లు ఏర్పాటుకు అవకాశం లేకపోవడంతో గతంలో ప్రధాన రహదారుల వెంబడి ఏర్పాటు చేసిన మద్యం షాపులు, బార్‌లను తొలగించాల్సి వచ్చింది. దీంతో భీమవరం, పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లోని కొన్ని చోట్ల బార్‌లు ఏర్పాటు చేయడానికి అనువైన ప్రాంతం లభ్యం కాకపోవడంతో వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయలు ప్రభుత్వానికి చెల్లించిన వ్యాపారులు రెండు నెలలు గడిచిపోతున్నా కొన్నిచోట్ల మద్యం షాపులు తెరవకపోవడం, బార్‌లు ఏర్పాటుకు అంతరాయాలు కలగడంతో తీవ్రంగా నష్టపోయారు. అంతేగాకుండా మద్యం షాపులు జాతీయ రహదారి పక్కనుంచి వేరే ప్రాంతాలకు తరలించే క్రమంలో ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలతో అక్కడి వారిని మంచి చేసుకోవడానికి పెద్ద మొత్తంలోనూ ఖర్చు చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం మద్యం బెల్ట్‌షాపులను రద్దు చేయడంతో వ్యాపారులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఎమ్మార్పీకే మద్యం విక్రయాలు చేయాలంటూ ఒత్తిడి చేయడంతో వ్యాపారులకు అదనపు ఆదాయం పడిపోయింది. మరోవైపు వ్యాపారుల్లో పోటీ ఏర్పడడంతో ఇప్పటివరకు ఎమ్మార్పీకే మద్యం విక్రయించడమేగాక ఎక్కడైనా అధిక ధరలకు మద్యం అమ్ముతున్నట్టు వ్యాపారులకు తెలిస్తే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేయడం పరిపాటిగా మారింది. దీంతో జనం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కాకుండా పట్టణ, గ్రామ శివారు ప్రాంతాల్లో షాపులను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అందువల్ల గత రెండు నెలలుగా అమ్మకాలు సరిగా లేక, ఖర్చులు భారమై వ్యాపారులు లబోదిబోమంటున్నారు. అయితే జిల్లాలో 474 మద్యం షాపులు, 38 బార్‌లకు గాను కొన్నిచోట్ల షాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. దూర ప్రాంతంలో షాపుల ఏర్పాటు, ఎమ్మార్పీకే విక్రయాలు, కొత్తగా షాపులు ఏర్పాటుతో ఖర్చులు అధికమైన నేపథ్యంలో మద్యం వ్యాపారులంతా సిండికేట్ కావడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

పట్టణాల్లో మద్యం వ్యాపారుల సమావేశాలు

మద్యం వ్యాపారంలో కొత్త నిబంధనల కారణంగా వ్యాపారులకు గతంలో మాదిరిగా లాభాలు వచ్చే పరిస్థితి లేదు. అంతేగాకుండా కొత్తగా షాపులు ఏర్పాటు చేయడం వల్ల అద్దెలు, షెడ్ల నిర్మాణం వంటివాటికి అదనపు పెట్టుబడులు తప్పడం లేదు. దీంతో మద్యం వ్యాపారం నష్టాలు తెచ్చే పరిస్థితి నెలకొనడంతో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి వ్యాపార భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీనికి కొంతమంది ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తెరవెనుక పాత్ర పోషిస్తున్నట్టు తెలిసింది. గతంలో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేయడంతో పాటు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయాలు చేయడంతో ఎక్సైజ్ శాఖకు ప్రతి నెలా పెద్ద మొత్తంలో వ్యాపారులు ముడుపులు ముట్టచెప్పేవారు. దీంతో బెల్ట్‌షాపులపై దాడులంటూ అధికారులు అడపాదడపా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకునేవారు. అయితే ప్రస్తుత పరిస్థితి గతానికి భిన్నంగా ఉండడంతో ఎక్సైజ్ శాఖకు ముడుపులు దక్కే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎక్సైజ్ సిబ్బందే వ్యాపారులందరినీ సిండికేట్ చేసి ఎమ్మార్పీ కంటే కొంత ఎక్కువ మొత్తానికి విక్రయించుకునేందుకు వీలుగా వ్యాపారులంతా ఐకమత్యంగా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తద్వారా గతంలో మాదిరిగా ముడుపులు దండుకోవాలనే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా ముందుగా పట్టణాల్లో వ్యాపారులను సిండికేట్ చేసేందుకు నడుంబిగించారు. ఈ నెల 18న భీమవరం పట్టణంలోని వ్యాపారులంతా ఒక హోటల్లో సమావేశమై వ్యాపార లావాదేవీలపై చర్చించుకున్నారు. దీనికి ఎక్సైజ్ సిబ్బంది ప్రోత్సాహం ఉందని ప్రచారం జరుగుతోంది. వ్యాపారులు లాభాలు గడించేందుకు ముందుగా ఒకే చోట ఉన్న మూడు, నాలుగు షాపుల్లో రెండు షాపులను తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఈ వ్యాపారంలో ఒక రాజకీయ ప్రముఖుడు భాగస్వామి కావడంతో ఆయన వ్యతిరేకవర్గం ఇప్పటికే ఏర్పాటు చేసిన మద్యం షాపులను ఎలా తొలగిస్తామంటూ ప్రశ్నించినట్టు తెలిసింది. వ్యాపారులందరినీ ఒకే చోట కూర్చోబెట్టిన ఎక్సైజ్ సిబ్బంది మాత్రం సమావేశానికి హాజరు కాకుండా జాగ్రత్త పడినట్టు చెబుతున్నారు. అసంపూర్తిగా ముగిసిన ఆనాటి సమావేశం మళ్లీ మరోసారి ఏర్పాటు చేసి వ్యాపారులందరినీ ఒకే తాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముందుగా ఆర్థికంగా బలమైన కేంద్రమైన భీమవరంలో సిండికేట్ వ్యవహారం ఒక కొలిక్కి వస్తే జిల్లావ్యాప్తంగా అమలు చేయవచ్చునని ఉన్నతస్థాయి అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. ఏదొక విధంగా మద్యం వ్యాపారులను సిండికేట్ చేసి గతంలో మాదిరిగా ముడుపు దండుకునే ప్రయత్నం మాత్రం జోరుగా సాగుతోందని అధికారులకు వ్యాపారుల సాధకబాధకాల కంటే ముడుపులు దక్కించుకునే ప్రయత్నంలో వ్యవహారాలు సాగిస్తున్నారని చెబుతున్నారు.

1, 2 తేదీల్లో ఎస్‌ఎఫ్‌ఐ శిక్షణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.శివరాజు

భీమవరం : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు వచ్చే నెల 1, 2 తేదీల్లో భీమవరం పట్టణంలో నిర్వహించనున్నట్టు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.శివరాజు తెలిపారు. ఆదివారం భీమవరం సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచిపోయినా విద్యార్థులకిచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. దీనికితోడు ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ స్కూల్స్ బిల్లు వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడతాయని, దానిని వెంటనే రద్దు చేయాలని శివరాజు డిమాండ్ చేశారు. ఈ బిల్లు అమలులోకి వస్తే రాష్ట్రంలోని విద్యావ్యాపారం మరింత విచ్చలవిడిగా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావ్యాపారానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. భీమవరంలో నిర్వహించే శిక్షణ తరగతులకు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. డివిజన్ అధ్యక్షుడు టి.హేమంత్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఎ.మణికంఠ, చిరంజీవి, డేవిడ్, రాజ్‌కుమార్, ఎ.కార్తీక్ పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని విరమించాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జి

ఏలూరు రూరల్ : ప్రభుత్వ పాఠశాల్లో 5, 8 తరగతుల అనుత్తీర్ణత (డిటెన్షన్) విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి షేక్ సాబ్జి అన్నారు. ఆదివారం ఏలూరు యూటీఎఫ్ మండల శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాబ్జి మాట్లాడుతూ స్వయం పోషక పాఠశాలల చట్టం అమలు చేయాలని కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మండల శాఖ కార్యదర్శి నంబూరి రాంబాబు, ఇ.శేఖర్ బాబు, పి.సురేష్, జి.కృష్ణయ్య, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లను పరిశుభ్రంగా ఉంచాలి

విజయవాడ రైల్వే డివిజినల్ పర్సనల్ ఆఫీసర్ సీతాశ్రీనివాస్



తణుకు రైల్వేస్టేషన్ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న సీతాశ్రీనివాస్ తదితరులు

తణుకు అర్బన్ : ప్లాట్‌ఫారమ్‌పై ఇలా వ్యర్థాలు పార వేస్తారా.. మీ ఇంట్లో అయితే ఇలానే చెత్త పారవేస్తారా.. అంటూ రైల్వే శాఖ విజయవాడ డివిజినల్ పర్సనల్ ఆఫీసర్ సీతాశ్రీనివాస్ ప్రయాణికులకు క్లాస్ ఇచ్చారు. ఆదివారం తణుకు రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ రైల్, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతాశ్రీనివాస్ మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులంతా రైల్వే ప్లాట్‌ఫాం, ఆవరణను తమ ఇంటి మాదిరిగానే శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. వ్యర్థాలను సమీపంలోని డస్ట్ బిన్‌లలో మాత్రమే పారవేయాలని కోరారు. ప్రధానమంత్రి పిలుపుమేరకు మూడేళ్లుగా స్వచ్ఛరైల్, స్వచ్ఛభారత్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఈ నెల 30తో ముగుస్తుందని చెప్పారు. ఇప్పటికే అన్ని స్టేషన్‌లలోనూ ప్రయాణికులకు అవగాహన కల్పించామని, రానున్న రోజుల్లో సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను సిబ్బందితో పాటు ఆమె కూడా తొలగించారు. తణుకు రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ ఎన్‌వీ ప్రభాకరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలి



ఉపాధ్యాయుడు లక్ష్మణరావును సన్మానిస్తున్న ఆపస్ నాయకులు

ఏలూరు (ఆర్‌ఆర్ పేట) : ఉపాధ్యాయులకు పీఆర్సీ ఎరియర్లను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షుడు డి.బాపిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అరవింద విద్యాలయంలో జరిగిన ఆపస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి సిద్దా రాంబాబు మాట్లాడుతూ హాఫ్ పే సెలవులను నగదుగా చేసుకునే సదుపాయాన్ని రద్దు చేసిన తేదీ నుంచి వర్తింప చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కేఎస్‌వీకే రాజ్‌కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నవంబర్ 11, 12 తేదీల్లో గుంటూరులో జరిగే ఆపస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఇటీవల ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డు అందుకున్న సంఘ నాయకుడు బి.లక్ష్మణస్వామిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి యు.మహేశ్వరరావు, ఉపాధ్యక్షుడు డి.రామనాగేశ్వరరావు, ఏవీ రమణ, కోశాధికారి శర్మ, మీడియా కార్యదర్శి జి.గణపతి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో కూరగాయల ధరలు

తాడేపల్లిగూడెం : కూరగాయల ధరలు కూల్ కూల్‌గా ఉన్నాయి. ఆదివారం వినియోగదారులకు కూరగాయలు కారుచౌకగా దొరకడం ఆనందాన్ని ఇచ్చింది. ఉల్లిపాయలు ఘాటు తగ్గించుకోవడం, కూరగాయలు అందుబాటులోకి వచ్చాయి. తెల్ల వంకాయలు కిలో రూ.40 నుంచి రూ.30కి తగ్గాయి. బీరకాయలు రూ.40 నుంచి రూ.30కి పడిపోయాయి. దొండకాయలు రూ.24, బెండకాయలు రూ.24, దోసకాయలు రూ.24, క్యాబేజీ రూ.24కి లభ్యమయ్యాయి. కీరా రూ.40కి లభించింది. బీన్స్, క్యాప్సికం కిలో రూ.80 పలికాయి. ఆవపాడు చిక్కుళ్లు కిలో రూ.100కి అమ్మారు. బీట్‌రూట్ రూ.40, టమాటాలు రూ.50 చేసి అమ్మారు. కంద రూ.24కి విక్రయించారు. మామిడికాయలు జత రూ.12 చేసి విక్రయించారు. మిర్చి కిలో రూ.30కి లభించాయి.

కర్నూలు ఉల్లికి క్రేజ్

కర్నూలు ఉల్లిపాయలకు క్రేజ్ పెరిగింది. కర్నూలు నుంచి తాడేపల్లిగూడెంకు ఉల్లిపాయలు వస్తాయి. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. మహారాష్ట్ర ఉల్లిపాయలకు స్థానికంగా గిరాకీ పెరగడంతో వ్యాపారులు కర్నూలు ఉల్లి వైపు చూస్తున్నారు. ఇవి ఇక్కడి నుంచి కోల్‌కతా, ఒడిశా, బీహార్‌లకు ఎగుమతి అవుతున్నాయి. ఆదివారం తాడేపల్లిగూడెం మార్కెట్‌కు 70 లారీల సరుకు వచ్చింది. గుత్త మార్కెట్‌లో క్వింటాల్ ధర రూ.2,300 పలికింది. విడిగా కిలో రూ.30 చేసి అమ్మారు. మహారాష్ట్ర ఉల్లికి డిమాండ్ ఏర్పడింది. నాసిక్‌లోనే క్వింటాల్ రూ.2,800 పలకుతుండగా గూడెం వచ్చేసరికి రూ.3,000కి చేరింది. విడిగా కిలో రూ.35కి విక్రయిస్తున్నారు.

బ్యాంక్ ఖాతాలు క్లోజ్

- కౌలు రైతులకు షాక్
- భూయజమానులకే రుణం

సాక్షి ప్రతినిధి, ఏలూరు :

కౌలు రైతులకు బ్యాంకర్లు షాక్ ఇస్తున్నారు. రుణాలు ఇవ్వకపోగా కౌలు రైతులకు ఉన్న జేఎల్‌జీ గ్రూపుల ఖాతాలను రద్దు చేస్తున్నారు. భూయజమానులకు పంట రుణాలు ఇచ్చినందున కౌలు రైతులకు రుణాలు ఇవ్వబోమని చెబుతున్న బ్యాంకు అధికారులు కౌలు రైతులు గ్రూపులుగా ఏర్పడి బ్యాంకుల్లో తెరిచిన ఖాతాలను రద్దు చేస్తున్న ఘటన ఉంగుటూరు నియోజకవర్గం కైకరంలో చోటు చేసుకుంది. ఇప్పటికే మూడు గ్రూపుల ఖాతాలను అధికారులు రద్దు చేశారు. ఇంకా విచారణ జరుపుతున్నామని అధికారులు చెబుతున్నారు. దీన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ధర్నా నిర్వహించారు. జిల్లాలో 80 శాతం మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల మంది కౌలు రైతులు ఉంటే డెల్టాలోనే సుమారు రెండు లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు. ఈ ఏడాది రూ.6,526 కోట్ల రుణ లక్ష్యం కాగా అందులో 10 శాతం కౌలు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. దీని ప్రకారం రైతులకు అందాల్సింది 652 కోట్ల రూపాయలు. అయితే ఇప్పటివరకూ అధికారులు ఇచ్చామని చెబుతున్నది రూ. 150 కోట్లు. ఈ మొత్తం కూడా బుక్ అడ్జస్ట్‌మెంట్ మాత్రమే. ఈ ఏడాది 2,97,485 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకోగా ఇంకా 60 వేల మందికి గుర్తింపు కార్డులు అందనేలేదు. బ్యాంకుల వద్దకు రుణాలకు వెళ్తుంటే ఒక సర్వే నెంబర్‌పై ఒకసారి మాత్రమే రుణం ఇస్తామని చెబుతున్నారు. భూయజమానులు 98 శాతం ఇప్పటికే పంట రుణాలు తీసుకున్నారు. ఇవన్నీ పాత రుణాలు రెన్యువల్. దీంతో బ్యాంకర్లు ఆయా సర్వే నంబర్లపై నమోదు అయిన కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. పైగా బ్యాంకు ఖాతాలను కూడా నిలిపివేయాలని తీసుకుంటున్న నిర్ణయం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. సర్వే నంబర్లు లేవని, భూమి డాక్యుమెంట్లు లేవని సాకులు చూపిస్తూ రుణమాఫీ ఇవ్వకపోవడంతో కొందరు కౌలు రైతులు డిఫాల్టర్లుగా మారారు. దీన్ని సాకుగా చూపించి ఆయా బ్యాంకు బ్రాంచిలలో ఎవరైనా రుణం చెల్లించకుండా ఉంటే మిగిలిన వారెవరికి రుణాలు ఇవ్వడం లేదు. ఈ తరుణంలో కైకరం ఎస్‌బిఐలో పంట రుణాల కోసం గత రెండు నెలలుగా కౌలు రైతులు తిరుగుతున్నా ఇవ్వలేదు. రుణార్హత గుర్తింపు కార్డులు పొంది జేఎల్ గ్రూపులుగా ఏర్పడి వ్యవసాయ అధికారితో సర్టిఫై చేయించుకున్నా రుణాలు ఇవ్వకపోగా ఖాతాలను రద్దు చేయడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నవ్యాంధ్రకు నవరత్నాలు

వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కోటగిరి శ్రీధర్


సమావేశంలో మాట్లాడుతున్న కోటగిరి శ్రీధర్

ఉంగుటూరు : వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన నవరత్నాలు పథకాలు నవ్యాంధ్రకు మంచిరోజులను తీసుకువస్తాయని ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కోటగిరి శ్రీధర్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఉంగుటూరు కమ్మ కల్యాణ మండపంలో ఉంగుటూరు మండల వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి పార్టీ మండల కన్వీనర్ మరడ వెంకట మంగరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసిన వాటిలో ఒక్కదానిని కూడా నెరవేర్చకుండా చంద్రబాబు అందరినీ మోసం చేశారన్నారు. అక్టోబరు 27 నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలపై 3,000 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తారన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్ పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ గడప గడపకూ, మనిషి మనిషికి నవరత్నాలు పథకాల గురించి వివరించారు. బూత్ కమిటీలు గ్రామాల్లో నవరత్నాల పథకాలను వివరించాలన్నారు. ఉంగుటూరు పార్టీ గ్రామ అధ్యక్షుడు కోరాడ శివ, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తమ్మిలేరుకు జలకళ



చింతలపూడి : మెట్ట ప్రాంతంలో అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తుండటంతో రైతుల మోముల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది ఇక సాగు నీటి కష్టాలు గట్టెక్కినట్లేనని భావిస్తున్నారు. 4 రోజులుగా మెట్ట ప్రాంతంలో భారీవర్షాలు పడుతున్నాయి. చెరువుల్లోకి భారీగా నీరు చేరి జలకళతో ఉట్టి పడుతున్నాయి. ఎగువ ప్రాంతం ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్షాలకు తోడు పశ్చిమ గోదావరి జిల్లాలో పడుతున్న వర్షాలకు తమ్మిలేరుకు వరదనీరు వచ్చి చేరుతోంది. ఆదివారం ఉదయానికి తమ్మిలేరు ప్రాజెక్టులో 337 అడుగుల నీరు నిల్వ ఉన్నట్టు తమ్మిలేరు ఇరిగేషన్ ఏఈ యు.పరమానందం తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి అలుగు ప్రవహిస్తుండటంతో గంటకు 2,000 క్యూసెక్కుల నీరు కాలువ ద్వారా వస్తుందని అన్నారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ట స్థాయికి పెరిగే అవకాశం ఉందని చెప్పారు.

పరిశ్రమలకు ప్రోత్సాహం కరువు

- రుణాలు ఎగవేసేవారి ఓటు హక్కు రద్దు చేయాలి
- రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు బీవీ రామారావు

ఏలూరు (ఆర్ఆర్ పేట) :

బ్యాంకుల్లోను, ప్రభుత్వ శాఖల ద్వారా రుణాలు పొంది ఎగవేసేవారి ఓటు హక్కు రద్దు చేయాలని పరిశ్రమల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బీవీ రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బ్యాంకులు ధనవంతులు, ప్రజాప్రతినిధులకే రుణాలు ఇస్తున్నాయని, పరిశ్రమల ప్రోత్సాహానికి రుణాలు ఇవ్వడానికి నిరాకరించడం దారుణమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ధనవంతులను, భారీ పారిశ్రామికవేత్తలను, ఎన్ఆర్ఐలను మాత్రమే ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెరగకపోవడానికి మౌలిక సౌకర్యాల లేమి ఒక్కటే ప్రధాన కారణమన్నారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం భూమి, నీరు, విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన ప్రాంతీయ పారిశ్రామిక సదస్సులకు విశేష స్పందన లభించిందని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తున్నారని, అలాగే బ్యాంకర్లు కూడా రుణాలు ఇవ్వడానికి అంగీకరిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే సెప్టెంబర్ 25న తిరుపతిలో దక్షిణ భారతదేశ స్థాయిలో పారిశ్రామిక సదస్సు నిర్వహించనున్నామని, ఈ సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తాము ఏర్పాటు చేయబోయే పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టులతో వస్తే వారికి 15 రోజుల్లో రుణాలు వచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతిలో జరిగే దక్షిణ భారతదేశ స్థాయి పారిశ్రామిక సదస్సులో రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్, వివిధ జాతీయ బ్యాంకుల సీఎండీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, పబ్లిక్ సెక్టార్ల సీఎండీలు పాల్గొంటారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పరిశ్రమల సమాఖ్య సభ్యుడు సీహెచ్ కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు బీవీ రామారావు

ఫార్మాసిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మహీధరాచార్యులు

తాడేపల్లిగూడెం రూరల్ : ఫార్మాసిస్ట్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా మునగంటి మహీధరాచార్యులు (భీమడోలు), పి.వెంకట్రామయ్య (ఏలూరు) ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక బీవీఆర్ కళాకేంద్రంలో జిల్లా శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాసరావు, జీవీ.సోమశేఖర్, ఎంవీఎస్ఎల్.తులసి, జి.పద్మజ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.రామదాస్, సంయుక్త కార్యదర్శులుగా జి.రామకృష్ణ, ఇ.అమ్మాజీ, బీవీఎస్ఎఎన్.శాంతి, టీవీ.చిన్నారావు, కోశాధికారిగా ఎం.శ్రీధరాచార్యులు ఎన్నికయ్యారు.




తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణను పరామర్శిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేతలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మేకా శేషుబాబు

‘కొట్టు’కు ప్రముఖుల పరామర్శ

తాడేపల్లిగూడెం రూరల్ : మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ కన్వీనర్ కొట్టు సత్యనారాయణ, కుటుంబ సభ్యులను ఆదివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, అస్సాం ఐఏఎస్ అధికారి ఎంజీవీ కె.భాను, వైఎస్సార్ సీపీ నేత ఏడిద కోట సత్యనారాయణ, టీడీపీ నాయకులు ఆలపాటి శ్రీనివాస్, బొద్దాని శ్రీనివాస్, పట్టణ సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎస్.మూర్తి, పెంటపాడు మాజీ ఎంపీపీ దాసరి హైమావతి, ముత్యాల ఆంజనేయులు, గుండుబోగుల నాగు, మార్లపూడి సుబ్బారావు, బత్తిరెడ్డి రత్తయ్య, నిమ్మల నాని, బండారు నాగు, కన్నాజీ మోహనరావు, కర్రి సుధాకర్‌రెడ్డి, చింతకాయల సత్యనారాయణ, తాతాజీ, చిట్టిబాబు కొట్టును పరామర్శించారు.

మానవాళి మనుగడకు పంచ పథకాలు

లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌రాజు

ఆకివీడు : ప్రజారోగ్యాన్ని పెంపొందించేందుకు లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ పంచ పథకాలను అమలు జరపనుందని క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విజయకుమార్ రాజు చెప్పారు. స్థానిక క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధుమేహం, పర్యావరణం, ఆకలి తీర్చడం, విజన్ (కంటి), పిడియాట్రిక్ క్యాన్సర్‌పై విశిష్ట సేవలు అందజేయనున్నట్టు ఆయన చెప్పారు. నవంబర్ 14 నుంచి దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాల్ని అన్ని లయన్స్ క్లబ్‌లు ప్రారంభిస్తాయన్నారు. సమావేశంలో జిల్లా వైస్ గవర్నర్ చిలువూరి కృష్ణంరాజు, జోన్ చైర్మన్ ఎస్.సూర్యనారాయణరాజు (పడవలరాజు), మురళీమోహనరావు పాల్గొన్నారు.

బాధితులకు కవురు సాయం

పోడూరు : పండిత విల్లూరు అశోక్‌నగర్‌లో అగ్ని ప్రమాద బాధితులకు వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ కన్వీనర్ కవురు శ్రీనివాస్ సాయమందించారు. కొద్ది రోజులుగా ఆయన కాకినాడ పర్యటనలో ఉన్నారు. కార్యకర్తల ద్వారా సమాచారం అందుకున్న ఆయన వెంటనే స్పందించి బాధితులైన కేదాసి సూర్యకాంతం, కేదాసి సామ్యేలు, కేదాసి విద్యాసాగర్ కుటుంబాలకు రూ.2 వేల నగదు, 25 కిలోల బియ్యం అందజేశారు. కేదాసి సువర్ణరాజు, కేదాసి సామ్యూల్, గెద్దాడ ఏకలవ్య, సదమళ్ల నాగరాజు, జక్కంశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో..

బాధితులకు మాలమహానాడు జిల్లా సమన్వయకర్త నన్నేటి పుష్పరాజ్ ఆదివారం 25 కేజీల బియ్యం అందజేశారు. బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

బియ్యం పంపిణీ

పండితవిల్లూరు అగ్నిప్రమాద బాధితులకు ఆర్ఐ అన్నపూర్ణ, వీఆర్ఓ బి.శ్రీనివాసరావు ప్రభుత్వసాయంగా శనివారం రాత్రి 25 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. సర్పంచ్ కొరిపల్లి రామచంద్రరావు 3 కుటుంబాలకు కలిపి రూ.5 వేల నగదు అందజేశారు.

నేడు మీ కోసం

పెనుగొండ : పెనుగొండ తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో డీవీఎస్ పద్మిని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అందించే మీకోసం దరఖాస్తుల్లో దరఖాస్తు దారుల పూర్తి చిరునామా, సెల్, ఆధార్ నంబర్లు తప్పని సరిగా వేయాలని సూచించారు.

మార్టేరులో నేడు బీసీ చైతన్య సదస్సు

పెనుమంట్ర : మార్టేరులో సోమవారం నిర్వహించే బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లాడ సూర్యభాస్కరరావు కోరారు. మార్టేరులోని మావుళ్లమ్మ ఆలయం వెనుక కల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు హాజరవుతారని, నూతన కమిటీలను నియమిస్తారని చెప్పారు. బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు మొక్కలు నాటే కార్యక్రమం

ఆచంట : వనం-మనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎ.వేమవరం సర్పంచ్ కనపాల స్వర్ణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొని మొక్కలు నాటుతారని తెలిపారు.

నేడు ఆరోగ్య సలహా మండలి సమావేశం

పెనుమంట్ర : పెనుమంట్ర స్థాయి ఆరోగ్య సలహా మండలి సమావేశం సోమవారం నిర్వహించనున్నట్టు పెనుమంట్ర పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సుబ్బారెడ్డి తెలిపారు. పీహెచ్‌సీలో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

పోడూరు : వద్దిపర్రుకు చెందిన యువకుడు చేటల వెంకటేశ్వరరావు (22) కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ రెండురోజుల కిందట మృతి చెందాడు. ఉపాధి నిమిత్తం అతను కొద్దిరోజుల కిందట చిత్తూరు జిల్లాకు వెళ్లాడు. అక్కడ కూలి పనులు చేస్తుండగా ప్రమాదానికి గురైనట్టు మృతుని కుటుంబసభ్యులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం వెంకటేశ్వరరావు మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చారు. ఆదివారం అంతక్రియలు నిర్వహించారు. పలువురు గ్రామస్తులు మృతుని తల్లిదండ్రులను ఓదార్చారు.

అర్హులందరికీ ఇళ్లస్థలాలు స్వాధీనం చేయాలి

పోడూరు : అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. స్థానికపార్టీ కార్యాలయంలో ఆదివారం సీనియర్ నాయకుడు కడలి సూర్యారావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. గోపాలన్ మాట్లాడుతూ లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా వారికి ఇళ్ల స్థలాలు స్వాధీనం చేయకపోవటం దారుణమన్నారు. పార్టీ మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్, కొప్పర్తి నరసింహమూర్తి, బూరాబత్తుల వెంకట్రావు పాల్గొన్నారు.

ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించాలి



కొతాలపర్రులో కంచాలపై దరువేస్తున్న కాపు యువత

పెనుగొండ :

కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించే వరకూ నిరశన తెలియజేస్తూనే ఉండాలని జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు అన్నారు. కాపుల రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా కొతాలపర్రులో కాపు యువకులు కంచాలపై డప్పు వాయిస్తూ నిరశన వ్యక్తం చేశారు. అనంతరం వంటా వార్పు నిర్వహించి కాపులకు రిజర్వేషన్లు కల్పించే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని నిర్ణయించారు. వెంకట్రాయుడు మాట్లాడుతూ ముద్రగడ కాపుల రిజర్వేషన్ల కోసం మడమ తిప్పకుండా పోరాడుతున్నారన్నారు. కాపులు అంతా ఆయనకు బాసటగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఇతరులకు నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అయితే చంద్రబాబు నిరంకుశంగా వ్యవహరిస్తూ అణచివేస్తున్నారన్నారు. కాపు సంఘం జిల్లా నాయకుడు మాకా శ్రీనివాసు మాట్లాడుతూ కాపులు ఆర్థికంగా చితికిపోయి ఉన్నారన్నారు. గతంలో ఉన్న రిజర్వేషన్లు పునరుద్ధరించాలని కోరుతుంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారు. కాపు యువకులు అందరూ కట్టుప్పల్లా పోరాట పటిమను చూపాలని పిలుపునిచ్చారు. కాపు నాయకులు కాకిలేటి బాపిరాజు, ఆకుల హరిబాబు, తోలేటి శ్రీను, దివి గణపతి, జక్కం భగవతిరావు, గంధం వెంకట్రాజు, శింగంశెట్టి గోపి, కొండేటి శ్రీను, ఆకుల సుబ్బయ్య, నూకల నాని, వడ్డీ సుబ్బయ్య, కొమిరెడ్డి దత్తులు పాల్గొన్నారు.

పెనుమంచిలిలో కాపుల వంటావార్పు



పెనుమంచిలిలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కాపులు

ఆచంట : కాపులను బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ పెనుమంచిలి కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. పెనుమంచిలి-కరుగోరుమిల్లి ఆర్ అండ్ బీ రహదారిపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాపులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అక్కడే బోజనాలు చేవారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించి కాపులను బీసీ జాబితాలో చేర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాపు సంఘం పాలకొల్లు నియోజకవర్గ నాయకులు ముచ్చెర్ల శ్రీరామ్, వంగా నరసింహరావు, మండల కాపు సంఘం అధ్యక్షుడు తోలేటి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గణేశుల నాగేశ్వరరావు, మండల కాపు సంఘం ఉపాధ్యక్షుడు గణేశుల సత్తిబాబు, కాపు సంఘం నాయకులు ఏడిద శ్రీనివాసు, బొమ్మిశెట్టి రామకృష్ణ, రామిశెట్టి రాము, కుంపట్ల బాబి, దిరిశాల మచిరాజు, బోడపాటి సూరిబాబు, జడ్డు శ్రీను, గణేశుల పెద్దిరాజు, నిమ్మకాయల గంగరాజు పాల్గొన్నారు.

చవితికి గణనాథులు సిద్ధం





జిన్నూరులో వినాయకచవితి పూజలు అందుకునేందుకు సిద్ధంగా గణనాథుని విగ్రహాలు, తుది మెరుగులు దిద్దుకుంటున్న వినాయకుడి ప్రతిమ

పోడూరు : కొద్ది రోజుల్లో వినాయక చవితి వేడుక రానుంది. జిన్నూరులో ప్రముఖ శిల్పి నీల్‌కమల్ ఆర్ట్స్ అధినేత ఎన్ఎంవీఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో గణనాథుడి విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి. చిన్న, పెద్ద సైజులలో బొజ్జగణపతిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది వాటిని తయారు చేస్తున్నారు. ఈ విగ్రహాల తయారీకి విజయనగరం జిల్లా ఎస్.కోట నుంచి మూర్తి కొందరు శిల్పులను రప్పించారు. జిన్నూరులో గత 12 ఏళ్లుగా విగ్రహాలను తయారు చేస్తున్నామని, చవితికి ముందు రెండు, మూడు నెలల నుంచి గణపతి విగ్రహాలను తయారు చేయడం ప్రారంభిస్తామని మూర్తి చెప్పారు. ఏటా చవితికి దాదాపుగా 200 విగ్రహాలు, విజయదశమికి 300 విగ్రహాలు తయారు చేస్తుంటారు. సైజును బట్టి ఒక్కో విగ్రహం రూ.3 వేల నుంచి రూ.20 వేల వరకు ఉంటుంది. కొన్ని విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్, మరికొన్నింటిని మట్టితోనూ చేస్తున్నారు. ప్రతిఏటా వినాయక చవితికి, దసరాకు పాలకొల్లు, పెనుగొండ, ఆచంట, వీరవాసరం, యలమంచిలి పరిసర ప్రాంతాల ప్రజలు ఇక్కడి విగ్రహాలను తీసుకెళ్తుంటారు.

వీరన్న చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

పెనుగొండ : పెనుగొండలో పేదలకు వాసంశెట్టి వీరన్న చారిటబుల్ ట్రస్టు ద్వారా అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్, ప్రముఖ వైద్యుడు కె.రామచంద్రరాజు అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ నాగార్జున హస్పిటల్ సౌజన్యంతో రోటరీ క్లబ్, పీఎంపీ అసోషియేషన్ సహకారంతో ఉచిత కేన్సర్ వైద్య శిబిరం పెనుగొండలో ఆదివారం నిర్వహించారు. 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, వీరిలో ఇద్దరికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. వారికి విజయవాడలో ఉచితంగా శస్త్ర చికిత్స చేయిస్తామని చెప్పారు. ట్రస్టు అధ్యక్షుడు వాసంశెట్టి చంద్రశేఖర్ అజాద్, డాక్టర్ కోటరాజేష్, డాక్టర్ బీవీఎస్ సూర్యనారాయణరాజు, రోటరీ క్లబ్ కార్యదర్శి రుద్రాక్షల వాసు, ఎస్ఎస్ఎన్ రెడ్డి, నౌబత్తు కోటేశ్వరరావు, షేక్ బాషా, బాబన్ శెట్టి, సలాది పండు, సూర్నిడి వెంకటేశ్వరరావు, గుర్రాల సత్యనారాయణ పాల్గొన్నారు.

వెండితెర



ఆచంట

కల్యాణచక్రవర్తి	: నేనే రాజు నేనే మంత్రి

పెనుగొండ

మినర్వా	: జయ జానకి నాయక

వల్లూరు

విజయకృష్ణ	: జయ జానకి నాయక

పాలకొల్లు

గీతా అన్నపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
మారుతి	: లై
దాసరి మినీ	: దువ్వాడ జగన్నాథం
శ్రీనివాస డీలక్స్	: జయ జానకి నాయక
శ్రీనివాస మినీ	: నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్	: గ్రీన్‌కార్డు

తణుకు

శ్రీలక్ష్మి	: జయ జానకి నాయక
మినీ లక్ష్మి	: లై
నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
ప్రత్యూష	: ఫిదా, లై
శ్రీ చిత్ర	: గౌతమ్ నంద

అత్తిలి

వెంకట్రామా	: ఫిదా
కనకదుర్గ	: నక్షత్రం

సాక్షి
పశ్చిమగోదావరి | సోమవారం | ఆగస్టు | 21 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
➔ AP Post Circle Notification 2017: 39 Multi Tasking Staff Posts
➔ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్విర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ట పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.

a) కుంతకాలు	i) 4
b) రదనికలు	ii) 8
c) అగ్ర చర్వణకాలు	iii) 8
d) చర్వణకాలు	iv) 10
	v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.

a) పుర్రె ఎముకలు	i) 18
b) కపాల ఎముకలు	ii) 22
c) పక్కటెముకలు	iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు	iv) 30
	v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.



Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10^{th} element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):

Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):

19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,


21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?

22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



ముగిసిన బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక



జిల్లా జట్లకు అర్హులుగా ఎంపికైన బాల బాలికలు

ఏలూరు రూరల్ : జిల్లా బాలబాలికల మినీ బాస్కెట్‌బాల్ జట్లకు శిక్షణ శిబిరం ఏలూరులో నిర్వహించనున్నామని జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎన్ శ్రీనివాస్ కుమార్ చెప్పారు. ఆదివారం ఏలూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో జిల్లా బాల బాలికల మినీ బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక జరిగింది. ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల కోసం జిల్లా బాల బాలికల జట్లు ఎంపిక చేపట్టామన్నారు. పోటీలకు హాజరైన 80 మందిలో ప్రతిభ చాటిన వారిని ప్రొబెబుల్స్‌కు ఎంపిక చేశామన్నారు. వీరికి 10 రోజుల శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం ఎంపికైన పిల్లలను ప్రకటించారు. పోటీలు నిర్వహించిన వారిలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె.మురళీకృష్ణ, కృష్ణారెడ్డి, రిటైర్డ్ డీఎస్‌డీఓ కేటీఎస్‌ఆర్ ఆంజనేయులు, జమ్మ రామకృష్ణ, కాశీ, గవ్వ శ్రీనివాసరావు, కడగట్ల సత్యనారాయణ, ప్రసన్న, రమేష్ పోటీలను పర్యవేక్షించారు.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ



మావుళ్లమ్మ వారికి బంగారం సమర్పిస్తోన్న పురుషోత్తమరాజు దంపతులు

భీమవరం (ప్రకాశం చౌక్) : మావుళ్లమ్మ అమ్మవారికి ఆదివారం భీమవరం పట్టణానికి చెందిన ఆర్.పురుషోత్తమరాజు, ఉషారాణి దంపతులు 4 గ్రాముల బంగారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అడ్డగర్ల ప్రభాకర గాంధీ, దేవరపల్లి సత్యనారాయణ, ఆలయ ఇన్‌స్పెక్టర్ పసుపులేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం : వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి మెరిట్ స్కాలర్‌షిప్పుల కోసం దరఖాస్తులు కోరుతున్నట్టు వసుధా ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వసుధా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు 2017–18 విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ కోర్సులు చదువుతున్న, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో 80శాతం మార్కులు, ఎంసెట్‌లో 50 వేల లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దీనికి భీమవరం, ఏలూరు, పాలకొల్లు, గరగపర్రు, జంగారెడ్డిగూడెం, తణుకు, కొవ్వూరు ఫౌండేషన్ ప్రాంతీయ కార్యాలయాల్లో 31లోగా దరఖాస్తులు అందజేయాలని ప్రసాదరాజు తెలిపారు.





పట్టాలు దాటుతున్న ప్రయాణికులు

ప్రమాదం పట్టదా..!

నిత్యం రైల్వే పట్టాలపై అనేక ప్రమాదాలు జరుగుతున్నా ప్రజలకు అవగాహన రావడం లేదనేందుకు ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో దర్శనమిచ్చిన ఈ దృశ్యాలే నిదర్శనం. పట్టాలపై నడవడం ప్రమాదకరం, నేరమూ కూడా. అయినా ప్రయాణికులు పట్టాలు దాటి వెళుతున్నారు. హమాలీలు పట్టాలపై నుంచే సరుకులు మోసుకు వెళుతున్నా నేరమని చెప్పే నాథుడే కరువయ్యారు. రైల్వే సిబ్బందే పట్టాలపై నుంచే దాటుతుంటే మాకేంటిలే అన్నట్టుగా ప్రయాణికులు కూడా ఉన్నారు. ఏదైనా ప్రమాదం జరిగి హడావుడి చేసే దానికన్నా ముందుగానే జరగకుండా జాగ్రత్త పడితే మేలు.

– ఫొటోగ్రాఫర్/ ఏలూరు



పట్టాల పైనుండే సరుకులు దింపుతూ..

వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

దేవరపల్లి : శ్రీవారి ఉపాలయమైన లక్ష్మీపురం ఆలయంలో మూడురోజులుగా జరుగుతున్న దివ్య పవిత్రోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆలయంలో పవిత్రారోహణ, పూర్ణాహుతి, మహాశాంతి హోమాన్ని అర్చకులు, పండితులు, ఆగమ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ఆవరణలో ఉత్సవ మూర్తులను ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అనంతరం ఆలయ పండితులు, అర్చకులు స్నపన, తిరుమంజనాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మూల విరాట్‌పై, పద్మావతి, ఆండాళ్ అమ్మ వార్లపై, ఇతర దేవతామూర్తులపై ఉంచిన దివ్య పవిత్రాలను తొలగించారు. ఆలయంలో పూర్ణాహుతి మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా పండితులు, రుత్వికులు, ఆగమ పాఠశాల విద్యార్థులు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాధరావు పాల్గొన్నారు.



శ్రీనివాసుని మూలవిరాట్‌కు హారతులు సమర్పిస్తున్న ఆలయ అర్చకులు

నేడు డయల్ యువర్ కలెక్టర్

ఏలూరు (మెట్రో) : జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నేటి ఉదయం 7.30 గంటల నుంచి 8.30 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను నేరుగా 98662 63344 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు తెలపాలన్నారు. అనంతరం 8.30 గంటలకు జిల్లా అధికారులతో కలెక్టర్ భాస్కర్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తారన్నారు. ఉదయం 10.30 గంల నుంచి మీ కోసంలో పాల్గొని ప్రజలందించే వినతి పత్రాలను స్వీకరించి ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటారన్నారు. గత రెండు వారాలుగా మీ కోసం, డయల్ యువర్ కార్యక్రమాన్ని నిర్వహించనందున ఈ అవకావాన్ని ఉపయోగించుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని డీఆర్వో హైమావతి కోరారు.

ప్రతిష్టాత్మకంగా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

పాలకొల్లు టౌన్ : రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ మెన్ అండ్ వుమెన్ పోటీలు పాలకొల్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతాయని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి బుద్ధావతారం రాజు, జి.గాంధీభగవాన్‌రాజు తెలిపారు. ఆదివారం స్థానిక కాంప్లెక్స్ కార్యాలయం ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు పోటీలను ప్రారంభిస్తారన్నారు. 23 బుధవారం వరకు ఈ పోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి ర్యాంకింగ్ ప్లేయర్లు పాల్గొంటున్నట్టు తెలిపారు. ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సీఈఓ కేసీహెచ్ పున్నయ్య చౌదరి మాట్లాడుతూ రెండురోజుల్లో స్కాట్‌లాండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు భారతదేశం నుంచి 24 మంది క్రీడాకారులను, అలాగే 12 మంది కోచ్‌లను పంపించామన్నారు. అలాగే పాలకొల్లులో నిర్వహించనున్న బాల్‌బ్యాడ్మింటన్ మెన్ అండ్ ఉమెన్ పోటీల్లో ప్రతిభ గల క్రీడాకారులను ఈ నెల 27 నుంచి భీమవరంలో నిర్వహించనున్న దక్షిణ భారత స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోటీలకు దక్షిణ భారత దేశంలోని కర్నాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి 12మంది స్త్రీలు, 12మంది పురుషులు హాజరవుతారని చెప్పారు. సమావేశంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కలిదిండి రామకృష్ణంరాజు, డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ, తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ క్రీడల పరిశీలకుడు ఉప్పలపాటి వెంకట నారాయణబాబు, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ రఘుకిరణ్, జీఎస్ఎన్ మూర్తి, గొట్టుముక్కల శ్రీనురాజు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి


నాన్ టెరిబుల్ ఆల్బమ్

అపురూపం.. ఆల్బమ్

- మ్యాక్స్ నుంచి కరిజ్మాకు మారిన ప్రస్థానం
- రూ.15 వేల నుంచి లక్షన్నర పలుకుతోన్న వైనం

తాడేపల్లిగూడెం రూరల్ :

గత స్మృతుల అమరిక ఆల్బమ్. ఇదొక అపురూప దృశ్యకావ్యం. నాటి ఫొటోఫ్రేమ్ నుంచి నేటి నాన్ టెరిబుల్ ఫొటో ఆల్బమ్ వరకు ఏదైనా.. అన్ని చిత్రాలకు ఇదొక వేదిక. ఒకరి నుంచి అందరూ అనే భావాన్ని కలిగించే సుమధుర దృశ్య విపంచిక. మారుతున్న టెక్నాలజీకనుగుణంగా ఆల్బమ్‌లో ఎన్ని రకాలు వచ్చినప్పటికీ దాని క్రేజే వేరుగా పెద్దలు చెబుతుంటారు.

ఒకనాడు 500 రూపాయలు విలువ చేసి ఆల్బమ్ కొనుగోలు చేసి ఫొటోలను దాచి పెట్టడం విశేషంగా చెప్పుకునేవారు. తదుపరి వరుసలో పేస్టింగ్ ఆల్బమ్ నిలుస్తుంది. దీని ధర రూ.2,500 నుంచి రూ.5 వేల వరకు ఉండేది. అనతికాలంలో గ్లాజీ, నాన్ టెరిబుల్(కరిజ్మా) ఫొటో ఆల్బమ్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఫొటోలు ప్రింట్ వేసుకుని ఆల్బమ్‌లో అతికించుకోవలసిన శ్రమ తప్పింది. నేరుగా ఫొటోతో ఆల్బమ్ ప్రింట్ వేసి ఇస్తారు. ఈ విధానం కొంత ఖర్చుతో కూడుకున్నది. అయినప్పటికీ ప్రస్తుతం ఇది ఎంతో ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. కానీ సామాన్య, మధ్య తరగతి ప్రజానీకానికి ఇవి అందుబాటు ధరల్లో లేవనే చెప్పాలి. గ్లాజీ, నాన్ టెరిబుల్ ఆల్బమ్(షీట్లు, రకాన్ని బట్టి) 15 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా ఈ రంగంపై ఆధారపడి ఎందరో ఉపాధిని పొందుతున్నారు.


మ్యాక్సీ ఆల్బమ్


గ్లిట్టర్ వెరైటీ ఆల్బమ్


ఇంటిపై బూడిద గుమ్మడి పాదులు

పొరుగింట పుల్లకూర..
ఇంటింట కాయగూర

ఆమె పేరు బోళ్ల నాగమణి. వెంకట్రాయపురానికి కొత్త కోడలు. మొదట్లో కాయగూరలకు ఇబ్బంది పడింది. ఇంట్లో పండే కూరలతోనే సరిపెట్టుకోవాలేమోనని బెంగపడింది. రానురాను ఇరుగుపొరుగు పరిచయం అయ్యారు. గ్రామంలో సామూహిక కాయగూరల పంట గురించి వివరించారు. ఇంటింట కాయగూర.. పొరుగింట పుల్లకూర రుచిని గ్రహించింది. తాజా కాయగూరలు ఇచ్చిపుచ్చుకుంటూ వంటింటిని ఆరోగ్యథామం చేసింది. వివరాల్లోకి వెళ్తే..

ఇంటింటా పంట.. తీరేను చింత

- సామూహిక కూరగాయల సాగుతో ప్రగతిపథంలో మహిళలు
- జానెడు జాగాను కూడా వదలకుండా సాగుబడి
- స్వయంపోషణ దిశగా వెంకట్రాయపురం
- ఇచ్చుపుచ్చుకునే పద్ధతిలో ఊరట
- రెండేళ్లుగా తోటల పెంపకం
- ఫలవంతమైన ప్రయోగం

పెరవలి : కలిసి ఉంటే కలదు సుఖం అనే నానుడి మండలంలోని వెంకట్రాయపురం గ్రామానికి సరిపోతుంది. ఈ గ్రామంలో అందరూ కూరగాయలను స్వయంగా పండించుకుంటూ స్వయం పోషణ సాధించారు. ఇంటి ముందు జానెడు జాగా ఉందంటే అందులో ఏదో ఒక కూరగాయ మొక్క ఉండవలసిందే. డాబా ఇళ్లపై పాదులు, ఇంటిచుట్టూ వివిధ రకాల మొక్కలతో కళకళలాడుతూ కనిపిస్తుంది గ్రామం. పురుగుమందులనేవి వినియోగించకుండా కేవలం సేంద్రియ ఎరువులతోనే వీటిని సాగు చేస్తున్నారు.

పెరటి సాగు మొదలైందిలా..

మనిషి అవసరం ఏ పనైనా చేయిస్తుందనేది ఈ గ్రామాన్ని చూస్తే తెలుస్తుంది. కూరగాయలతో పాటు ఏ వస్తువు కావాలన్నా సుమారు 5 కిలోమీటర్లు దూరంలోని పెరవలి వెళ్లాల్సిందే. ఐదేళ్ల క్రితం వరకు బస్, ఆటో సౌకర్యం లేని పరిస్థితి. దీంతో కూరగాయలు కావాలంటే నడుచుకుంటూ వెళ్లి తెచ్చుకోవాల్సిందే. దీంతో మహిళల్లో చైతన్యం వచ్చి ఇళ్ల వద్దనే కూరగాయల సాగు ప్రారంభించారు. ఏ ఇంటికి వెళ్లినా నేడు అన్ని రకాల కూరగాయలు దర్శనమిస్తాయి. పురుషులందరూ వ్యవసాయ పనులకు వెళ్లిపోతే మహిళలందరూ సామూహికంగా ఈ కూరగాయలు పండిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఉన్న 364 కుటుంబాల వాళ్లం ఎవరికి ఏ కూరగాయలు కావాలన్నా కావాల్సినవి తీసుకోవడమే తప్ప అమ్మకాలు చేయడం లేదని తెలిపారు. రెండేళ్ల నుంచి గ్రామంలో జామ, బొప్పాయి, నారింజ, పంపర పనస, సపోటా, దానిమ్మ వంటి పండ్ల సాగు కూడా చేపట్టామని తెలిపారు. అవి ఇప్పుడు ఫల సాయం అందిస్తున్నాయని చెప్పారు. గ్రామంలో 50 శాతం ఇళ్లపై ద్రాక్షపాదులు ఉన్నట్టు చెప్పారు.


ఇంటి వద్ద బెండ మొక్కలను పరిశీలిస్తున్న బోళ్ల నాగమణి

గ్రామ ముఖచిత్రం

గ్రామ విస్తీర్ణం	-	రెండు చ.కి.మీ
జనాభా	-	1,566
పురుషులు	-	799
స్త్రీలు	-	767
కుటుంబాలు	-	364
సాగుభూమి	-	180 ఎకరాలు

ఒక్క రూపాయి ఖర్చు లేదు



కూరగాయలు కావాలంటే 5 కిలోమీటర్లు దూరంలోని పెరవలి వెళ్లి తెచ్చుకోవాల్సి వచ్చేది. ఈ సమస్య పరిష్కారానికి మహిళలంతా కలసి సామూహిక వ్యవసాయం చేపట్టాం. ఇప్పుడు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కూరగాయలు పండిచుకుంటున్నాం.

–చెల్లింకి సత్యవతి, గృహిణి, వెంకట్రాయపురం

డాబాపై ద్రాక్షపాదు ఎక్కించాం



కూరగాయల సాగుతో పాటు ఇంటి డాబాపైకి ద్రాక్షపాదును ఎక్కించాను. నేడు గుత్తులు, గుత్తులుగా కాస్తున్నది. మేము కొన్ని తిని మిగిలినవి ఇరుగుపొరుగుకు పంచిపెడతాం. పేరుకే గ్రామం అయినా మాకు దొరకని సరుకు అంటూ లేదు.

–కాంద్రేకుల పార్వతి, గృహణి, వెంకట్రాయపురం


విత్తనాలు లభించేలా చూశా



గ్రామంలో కూరగాయల సమస్యను ఉన్నతాధికారులకు వివరించాను. దీంతో స్పందించిన సుస్థిర వ్యవసాయ పథకం అధికారులు 90 శాతం సబ్సిడీపై కూరగాయల విత్తనాలు అందించడం ప్రారంభించారు. ఈ క్రమంలో గ్రామంలోని మహిళలను చైతన్య పరచి సామూహిక కూరగాయల సాగు చేపట్టేలా చూశాను.

–పాటి అనంతలక్ష్మి, వెంకట్రాయపురం

ఆదాయం లేని పంచాయతీ



గ్రామం చిన్నది. ఆదాయం లేని పంచాయతీ. ఏడాదికి రూ.70 వేలు మాత్రమే పంచాయతీకి ఆదాయంగా లభిస్తోంది. ప్రతి ఇంటి వద్ద కూరగాయల సాగు చేస్తారు. ఎవరికి ఏమి కావాలంటే అవి ఉన్న ఇంటికి వెళ్లి తెచ్చుకుంటారు. అందరూ సమానంగానే అరమరికలు లేకుండా జీవిస్తున్నాం.

–అవిడి సత్యనారాయణ, సర్పంచ్, వెంకట్రాయపురం


కూరగాయలు ఇస్తున్న మహిళ


డాబాపై ద్రాక్షపాదుతో మహిళ


వంగ మొక్కల నుంచి కాయలు కోస్తున్న యువతి

గోవుపాలు గ్లాసుడైనా చాలు

- తల్లిపాలకు సాటిగా.. ఆవుపాలు ప్రసాదం
- ఆకలి తీరుస్తున్న క్షీరప్రసాద పథకం
- ద్వారకాతిరుమల శ్రీవారిక్షేత్రంలో అమలు
- పిల్లల ఆకలి తీరుస్తున్నారని భక్తుల హర్షం

దేవరపల్లి : చినవెంకన్న క్షేత్రానికి వచ్చే చిన్నారులకు దేవస్థానం నూతనంగా ఈ నెల 17న ప్రవేశపెట్టిన క్షీర ప్రసాద పథకం వరమైంది. శేషాచలకొండపై ఉన్న గోసంరక్షణశాలలో దేవస్థానం పోషణలో ఉన్న గోవుల స్వచ్ఛమైన పాలను చిన్నారులకు అందించేందుకు దేవస్థానం సంకల్పించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తల్లిపాలకు సాటిగా గోవు పాలు ఉంటాయనేది ఒక నానుడి కాగా.. అటువంటి స్వచ్ఛమైన పాలు దైవ సన్నిధిలో లభించడం చిన్నారుల అదృష్టంగా వారి తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు కేవలం శ్రీవారి కైంకర్యాలకు మాత్రమే వినియోగించబడిన గోక్షీరం ఇప్పుడు చంటిబిడ్డల ఆకలిని కూడా తీర్చుతోంది. హిందూమత సంప్రదాయంలో గో క్షీరానికి ఎంతో విశిష్టత ఉంది. అమ్మ పాలు పట్టాలి, లేదంటే గోవుపాలు పట్టాలని పెద్దలు చెబుతుంటారు. అట్టి ఆవు పాలను ఎక్కడా లేని విధంగా ఆలయానికి వచ్చిన పిల్లలకు అందించి, వారి ఆకల్ని తీరుస్తూ అందరి మన్ననలు పొందుతోంది శ్రీవారి దేవస్థానం.

స్వచ్ఛమైన పాలు.. ఆరోగ్యానికి మేలు

సంకరజాతికి చెందిన ఆవుపాలు ప్యాకెట్లలో కలుస్తాయని, అవి దేవతామూర్తుల అభిషేకాలకు కూడా పనికి రావని విద్యావేత్తలు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గోసంరక్షణ ద్వారా లభిస్తున్న స్వచ్ఛమైన పాలను పిల్లలకు వితరణ చేయడం ఆరోగ్యదాయకం అన్నారు.


శేషాచలకొండపైన గో సంరక్షణ శాలలో గోవులు


క్షీర ప్రసాదాన్ని అందుకుంటున్న చిన్నారులు

గోసంరక్షణ ట్రస్ట్ నిర్వహణ వివరాలివీ..

గో సంరక్షణ పథకం ప్రారంభమైన సంవత్సరం	-1984
గో సంరక్షణ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ అయిన సంవత్సరం	- 2007
గో సంరక్షణ ట్రస్ట్ నిర్వహణ ఖర్చు నెలకు	-రూ.10 లక్షలు
గో సంరక్షణశాలలోని మొత్తం గోవులు	- 289
పాలిచ్చే గోవులు	- 95
ఉదయం లభించే పాలు	- 195 లీటర్లు
సాయంత్రం లభించే పాలు	- 120 లీటర్లు
మొత్తం రోజుకు లభిస్తున్న పాలు	- 315 లీటర్లు
రోజుకు దేవస్థానం వినియోగించే పాలు	- 120 లీటర్లు
మిగిలిన పాలు	-195 లీటర్లు.

విజయ డెయిరీకి విక్రయిస్తున్నారు.

పాల వినియోగం ఇలా.. - శ్రీవారికి సమర్పించే మహానివేదన తయారీకి, ఉపాలయాల్లో ప్రసాదాల తయారీకి, దేవతామూర్తుల అభిషేకాలకు, నిత్యాన్నదాన పథకానికి, క్షీరప్రసాద పథకానికి వినియోగిస్తున్నారు.


పాప ఆకలి తీరింది



శ్రీవారి దర్శనార్థం అన్నవరం నుంచి వచ్చాం. పాప ఆకలితో ఏడుస్తుంది. పాలు కావాలంటే కొండ కిందకు వెళ్లాలన్నారు. ఇంతలో దేవస్థానం పిల్లలకు పాలు వితరణ చేస్తోందని తెలిసింది. సిబ్బంది మా పాపకు పాలు అందించారు. పిల్లల ఆకల్ని తీరుస్తున్న ఈ పథకం ఎంతో బాగుంది. ఇలాటి పథకాలు ఊరటనిస్తాయి.

–అడపా వెంకటలక్ష్మి, అన్నవరం, భక్తురాలు

గతేడాది చాలా ఇబ్బంది పడ్డాం



చినవెంకన్న దర్శనార్థం గతేడాది కుటుంబ సభ్యులతో కలసి ఆలయానికి వచ్చాను. అపుడు మా బాబు ఆకలితో ఏడవడాన్ని ఇప్పటికీ నేను మరచిపోలేదు. ఆరోజు ఎంతో ఇబ్బందిపడ్డాం. కొందామంటే పాలు దొరకలేదు. ఈసారి దేవస్థానం పిల్లలకు పాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది.

–కాజా చంద్రశేఖర్, రాజమండ్రి, భక్తుడు

వృద్ధులకు కూడా అందిస్తే బాగుంటుంది



ఆలయానికి వచ్చే పిల్లలకు పాలు అందించాలన్న ఆలయ అధికారుల ఉద్దేశం భేష్. అలాగే సుదూర ప్రాంతాల నుంచి స్వామి దర్శనార్థం వస్తున్న వృద్ధులకు కూడా క్షీరాన్ని అందిస్తే బాగుంటుంది. అధికారులు దీన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి.

–ఎ.లక్ష్మి, గొల్లప్రోలు, తూర్పుగోదావరి జిల్లా

స్పందన బాగుంది



చినవెంకన్న క్షేత్రానికి వచ్చిన పిల్లల ఆకల్ని తీర్చడానికి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గోక్షీరాన్ని ప్రసాదంగా అందిస్తున్నాం. ఈ పథకంపై మంచి స్పందన వస్తోంది. గో సంరక్షణ ట్రస్ట్ ద్వారా ఇలాంటి పథకాలను సునాయాసంగా నిర్వహిస్తున్నాం. పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి.

ఎస్వీ సుధాకరరావు, శ్రీవారి దేవస్థానం ఛైర్మన్

సదాశయంతో ప్రారంభించాం




క్షీరప్రసాద వితరణ పథకాన్ని ఒక మంచి ఆశయంతో ప్రారంభించాం. నిత్యం 20 లీటర్ల పాలను అందిస్తున్నాం. అదే విధంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే శని, ఆదివారాల్లో 50 లీటర్ల పాలను ఈ పథకానికి వినియోగిస్తున్నాం.

–వేండ్ర త్రినాథరావు, ఆలయ ఈవో

పాత్రకు జీవం పోశారు

- ఆకట్టుకున్న ఏకపాత్రాభినయ పోటీలు
- నటనా కౌశలంతో మెప్పించిన కళాకారులు


కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం






ఏకపాత్రాభినయ పోటీల్లో కళాకారుల నటనా కౌశలం

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్) :

తాడేపల్లిగూడెం కళా పరిషత్ నిర్వాహకులు కోపల్లె శ్రీనివాస్ నేతృత్వంలో జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పద్మశ్రీ రేలంగి, ఎస్వీ రంగారావు, టీఆర్ త్యాగరాజు స్మారక జాతీయస్థాయి ఏకపాత్రాభినయ పోటీలను ఆదివారం సాయంత్రం స్థానిక బీవీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించారు. బీవీఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్ధాల వెంకట రామారావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా దాసరి కాశీ విశ్వనాథం ప్రార్థన చేశారు. అనంతరం ఏకపాత్రధారులు తమ నటన చాతుర్యాన్ని ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన జి.సుధకార్‌బాబు యోధ ఏకపాత్ర, బలిజేపల్లికి చెందిన జి.అంజిరెడ్డి అర్జునుడుగాను, సత్రంపాడుకు చెందిన డాక్టర్ రంగారావు దుర్యోధనుడుగాను, ఒంగోలుకు చెందిన పొదలి నాగేంద్రప్రసాద్, కార్యవర్ధిగాను, ఆలపాడుకు చెందిన బి.త్రినాథరాజు దృతరాష్ట్రుడుగాను, పాలకొల్లుకు చెందిన ఐ.వెంకటేశ్వరరావు విభీషణుడుగాను, తాడేపల్లిగూడెంనకు చెందిన ఆవుల వెంకట్రావు తిప్పడుగాను, ఆకివీడుకు చెందిన హనుమంతు పెద్దిరాజు విశ్వామిత్రగాను, హైదరాబాద్‌కు చెందిన వరగాని రాము దశరథుడుగాను, ఏలూరుకు చెందిన లలిత కుమారి రతీదేవిగాను, ఒంగోలుకు చెందిన వెంకటేశ్వరరావు అశ్వత్థామగాను, వీరవాసరంనకు చెందిన గుండా మురళీ కృష్ణ హరిశ్చంద్రగాను తమ నటనతో మెప్పించారు. అలాగే ఏలూరుకు చెందిన షేక్ హమీద్ లంకేశ్వరుడుగాను, హైదరాబాద్‌కు చెందిన ఎం.అర్జునరావు అల్లూరి సీతారామరాజుగాను, చీరాలకు చెందిన వి.వాయునందన శాస్త్రి భక్త రామదాసుగాను, దూబచర్లకు చెందిన యదవల్లి వెంకట్రాజు నక్షత్రకడుగాను, గుంటూరుకు చెందిన గుంటుపల్లి అంజనేయచౌదరి కర్ణుడుగాను, తణుకుకు చెందిన దంపూరి దుర్గాప్రసాద్ రావణబ్రహ్మగాను అలరించారు. ఆహార్యం, వాచకం, వేషధారణ, హావభావాలు, గాంభీర్యాలను పాత్రకు తగ్గ అభినయంలను ప్రధానంగా న్యాయ నిర్ణేతలు బొడ్డేపల్లి అప్పారావు, మురళీ కృష్ణ, ఎం.సత్యనారాయణ, రాజా తాతయ్య, సాంబశివరావులు పరిశీలించారు. పాత్రలకు అనుగుణంగా హార్మోనిస్టు–వై.రమణ, డోలక్–వై.ప్రసాద్, క్యాషియో–టి.ప్రసాద్‌లు సంగీతాన్ని అందించారు. ఏకపాత్రాధారులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, మెడల్, పారితోషికాన్ని అందించడంతో పాటు దుశ్శాలువాతో సత్కరించారు. ఉత్తమ మేకప్‌మన్ ధవళేశ్వరపు పరమేశ్వరరావుకు విశిష్ట గౌరవ పురస్కారం అందజేశారు. బుద్ధాల వెంకట రామారావు మాట్లాడుతూ కళా పరిషత్ ద్వారా కళాకారులకు చేస్తోన్న సేవలను కొనియాడారు. నాటక రంగం నుంచి సినీ రంగంలో అత్యుత్తమ ప్రదర్శనలు చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎస్వీఆర్, రేలంగిలను స్మరించారు.